అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
అనతి కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పాఠకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకుంటున్న మీ మా 'అక్షర విజేత' సమగ్ర తెలుగు దిన పత్రిక యందు రెండు తెలుగు రాష్ట్రాలో జిల్లాల వారీగా ఎడిషన్లను ప్రారంభిస్తున్న దిన పత్రిక అక్షర విజేత కి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో ఈ క్రింది జిల్లాల నుంచి జిల్లా బ్యూరో ఇంచార్జీలు, స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గ వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేఖర్లు కావలెను.
హైదరాబాద్, అదిలాబాద్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామరెడ్డి, కరీంనగర్, కొమరంభీం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, వనపర్తి, పెద్దపల్లి, వరంగల్ రూరల్ చిత్తూరు, కర్నూల్, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, కడప, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం, అనంతపురం, విశాఖపట్టణం
కనీక విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన తెలుగు భాషపై ప్రావీణ్యం జిల్లాలో టీంను నడిపిన అనుభవం కలిగిన అభ్యర్థులు ఈ క్రింది నెంబర్‌లకు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 198 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ గురువారం 15 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-





# గిరిజన వసతి గృహంలో
# వసతి కరువు


పెచ్చులు ఊడిపోయిన స్లాబ్


పెచ్చులు ఊడిపోయి ఇరన్ కనిపిస్తున్న దృశ్యం


కులటానికి సిద్ధంగా ఉన్న స్లాబ్


పూర్తిగా పర్రేలు పట్టిన భవనం

**అక్షరవిజేత, తరిగొప్పుల:** మండల కేంద్రంలో ఉన్న వసతిగృహం పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. సరైన భవనం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడికక్కడ పెచ్చులూడిపోవడంతో ఈ వర్షాకాలం ఎప్పుడు కూలిపోతుందోనని భయపడుతున్నారు. వసతి గృహానికి తలుపులు, కిటికీలు లేకపోవడంతో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. విద్యార్థులకు మంచి విద్యను అందిస్తే వారి భవిష్యత్తు వారే తీర్చిదిద్దుకుంటారు అనే ఉద్దేశ్యంతో 1988 సంవత్సరంలో ఏన్య నాయక్ హాస్టల్ నిర్మాణం కోసం స్థలంను దానం చేయగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి నిమ్మ రాజిరెడ్డి హాస్టల్ నీ ప్రారంభిస్తే ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మెదక్ జిల్లాలనుండి విద్యార్థులు హాస్టల్ లో వసతి పోంది నేడు ఎన్నో ఉన్నత స్థానాల్లో, పదువుల్లో ఉన్నారు. అంత వెలుగు వెలిగిన హాస్టల్ నేడు ఆదరణ కరువై వేళవేళ బోతుంది. ఈ వసతి గృహంలో చేర్పించేందుకు పిల్లల తల్లిదండ్రులు వెనుకడుగు వేస్తున్నారు.


ఊడిపోయిన తలుపు

ప్రభుత్వ వసతి గృహం పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ వసతి గృహంలోనిద్రించాలంటే రాత్రి సమయాల్లో భయంగా ఉంటుందని విద్యార్థులు వాపోతున్నారు. కిటికీలకు తలుపులు లేవు. లేవంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చును. వసతిగృహంలోని పై కప్పు పెచ్చులూడి విద్యార్థులపై పడిపోతుంది. పిల్లర్స్ తాలూక ఐరన్ కూడా బయటకు కనిపించేంతగా పెచ్చులూడి పోవడంతో భవనం ఎప్పుడు కూలిపోతుందోనని బిక్కు బిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు.

## ఎప్పుడూ కులుతుందో అని భయంతో నిద్ర పట్టడం లేదు...

**ఎస్. తిరుపతి. 8వ తరగతి, మహారాజ్ తండా**



హాస్టల్ బిల్డింగ్ చుట్టూ పర్రెలు వచ్చాయి. రూమ్ లలో మొత్తం పెచ్చులు ఊడిపోయి స్లాబ్ ఇరాన్ కనిపిస్తుంది. వర్షం పడితే నీరు అంత రూమ్ లో నేరుగా వస్తుంది. వర్షాకాలం మాత్రమే కాదు. ఉన్నన్ని రోజులు ఎప్పుడూ కులుతుందో అని భయంతో డైనింగ్ హాల్ లో పడుకుంటున్నం.

## నూతన భవన నిర్మాణం చేపట్టాలి

**-ఎం. మధు.**
**పదవ తరగతి. నర్సాపూర్.**



భవనం పూర్తిగా కులే స్థితిలో ఉండటంతో ఎవరు కూడ హాస్టల్ లో చేరడానికి ఇష్టపడటం లేదు. తల్లిదండ్రులు కూడా ముందుకు రావడం లేదు. నూతన భవన నిర్మాణం చేపడితే ఎంతో మందికి ఉపయోగకరంగా ఉంటుంది.

## భవనం బాగు చేస్తే మరింత మంది చేరే అవకాశం ఉంది.

**- రాంప్రసాద్ వార్డెన్, ఎస్టీ వసతి గృహం, తరిగొప్పుల.**

భవనం శిథిలావస్థలో ఉండటంతో విద్యార్థులు ఇంటికి వెళ్లలేక, ఇక్కడ శిథిలభవనంలో చదవలేక నరకయాతన పడుతున్నారు. వీరికి హాస్టల్ నీ పునరుద్ధరించి సౌకర్యాలు కల్పించాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. స్తోమత లేక వసతులున్నా లేకపోయినా చదువుకుంటున్నారు. వేరే గత్యంతరం లేక శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ వసతి గృహంకు పంపుతున్నమని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే నూతన భవనంను నిర్మించాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారన్నారు. నూతన భవన నిర్మాణం కోసం ప్రస్తుత హాస్టల్ పరిస్థితి నీ వివరిస్తూ పై అధికారులకు తెలిపాను.

## పై అధికారులకు నివేదిక ఇచ్చాం

**ప్రేమకళ , డిటిడివో. జనగామ జిల్లా.**

తరిగొప్పులలోని ప్రభుత్వ వసతి గృహం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో నూతన భవనం కోసం పై అధికారులకు నివేదికను అందించడం జరిగింది. నిధులు కేటాయించిన తర్వాత పనులు ప్రారంభం జరుగుతోంది.

# రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవగాహన కార్యక్రమం







**అక్షర విజేత సిద్దిపేట** ఈ సందర్భంగా సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ రాజీవ్ రహదారి స్టేట్ హైవే నెంబర్ వన్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపు యజమానులు తదితరులతో గతంలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం రోజు రోడ్డు భద్రతా కమిటీ మెంబర్లతో రోడ్డు ప్రమాదాల నివారణ గురించి సమీక్ష నిర్వహించడం జరిగింది. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే వెంటనే డయల్ 100, 108 అంబులెన్స్ కు మరియు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అత్యవసరం అయితే సిపిఆర్ చేయాలని తెలిపారు. క్షతగాత్రులను కమిటీ మెంబర్లు వెంటనే ఆసుపత్రికి పంపించే ప్రయత్నం చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మొదటి ఒక గంట గోల్డెన్ అవర్ అంటారు ఈ సమయంలో ఆసుపత్రికి చేర్పించడం ప్రాణాలు కాపాడడం చాలా ముఖ్యమని తెలిపారు. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగి ట్రాఫిక్ జామ్ అయితే పోలీసులు వచ్చేలోపు క్లియర్ చేసే బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడిపే వారిపై నిఘా పెట్టాలని సూచించారు. రోడ్డు భద్రత కమిటీ మెంబర్లు బాధ్యతగా వ్యవహరించి రోడ్డు ప్రమాదాల నివారణ గురించి కృషి చేయాలని తెలిపారు. రాత్రి సమయాలలో వాహనాలు ఏదైనా సాంకేతిక లోపంతో రోడ్డుపై నిలబడి ఉంటే ప్రమాదాలు జరగకుండా రోడ్డు పక్కకు పెట్టే ప్రయత్నాలు చెయ్యాలని సూచించారు. వాహనదారులు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు తగ్గించే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. వాహనం నడిపేటప్పుడు అజాగ్రత్తగా అతివేగం సెల్ఫోన్ మాట్లాడుతూ సీట్ బెల్ట్ పెట్టుకోకుండా వాహనాలు నడపవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ ఎస్ఐ చంద్రం, ట్రాఫిక్ సిబ్బంది, మరియు 3 టౌన్ ఇబ్బంది, ఇరు గ్రామాల రోడ్డు కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు వాహనాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లా పరిధిలోని పోలీసు వాహనాల పనితీరు వాటి నిర్వహణను వనపర్తి జిల్లా ఎస్ రావుల గిరిధర్, ఐపీఎస్ గారు జిల్లా ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్( ఎం టీ సెక్షన్ )లో పరిశీలించారు. వాహనల పనితీరు, నిర్వహణపై రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ లు నివేదిక ఎస్పీ కి అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.వనపర్తి జిల్లా పరిధి లోని పోలీస్ స్టేషన్ ల పరిధిలో గల పోలీస్ వాహనాలు నిరంతరంగా వివిధ ప్రజాసేవలకు, ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారికి కు తెలియజేశారు వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించలని మంచి కండిషన్లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించినారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంలా మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ ఉత్తమ ప్రమాణాలను పాటించుకుంటూ డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని తెలియజేశారు
అదేవిధంగా ఎం టీ ఆఫీసులో డ్రైవర్ల విశ్రాంతి గది నందు గల క్యారం బోర్డు డ్రైవర్లతో మరియు అధికారులతో కాసేపు సరదాగా ఆడారు

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ గారు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ , అప్పలనాయుడు , ఆర్ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# దేవరపల్లిలో పారిశుధ్యం అధ్వానం

**-అవస్థలు పడుతున్న ప్రజలు**

**-జ్వరాలు బారిన పడుతున్న ప్రజలు**







**అక్షర విజేత, గోపాలపురం :** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి మేజర్ పంచాయతీలు పారిశుధ్యం అద్వానంగా తయారైంది ఎక్కడ చూసినా కుప్పతిప్పలుగా చెత్త దర్శనమిస్తుంది. ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ కార్యాలయాలు సమీపంలో, స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం, రజకుల వీధి, ఎస్సీ కాలనీ గాంధీ బొమ్మ సెంటర్ వద్ద, హై స్కూల్ వెళ్లే మార్గంలో మరి అద్వానంగా తయారయింది. మరోపక్క స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు అధికారులు ప్రజాప్రతినిధులు సిద్ధమవుతున్న గ్రామాల్లో పారిశుద్ధ్యం మాత్రం మెరుగు పడలేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు గ్రామాల్లో జిల్లాస్థాయి అధికారులు పర్యటిస్తున్నారు అంటే అప్పటికప్పుడే హడావిడిగా. ప్రోక్లైన్

సహాయంతో పారిశుద్ధ్య పనులు నిర్వహించి మిగతా రోజుల్లో గాలికి వదిలేస్తున్నారు. మండలం కేంద్రంలో పరిస్థితి ఈ లాఉంటే. మిగతా గ్రామాల్లో పారిశుధ్యం మరి అద్వానంగా తయారయింది ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, పారిశుద్ధ్యం నిర్వహణ చేపట్టి ప్రజల ఆరోగ్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలి

**-గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు**

**-పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**







**అక్షర విజేత, గోపాలపురం :**ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించి ప్రజల మన్ననలు పొందాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పోలవరం ఎమ్మెల్యే, చిర్రి బాలరాజు అన్నారు. ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం గ్రామంలో. బుధవారం అభిసా చిల్డ్రన్స్ హాస్పిటల్ ను ఎమ్మెల్యేలు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు, మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్ తదితర ఎన్డీఏ కూటమి నాయకులు ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతియుతంగా అన్నదమ్ములగా కలిసి ఉండాలి




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** బంగ్లాదేశ్లో మైనార్టీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ బుధవారం వనపర్తి జిల్లా మొబైల్స్ సంఘం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా వాణిజ్య వ్యాపార సంస్థలు బందు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది .ఈ ర్యాలీ అనంతరం సంఘ పెద్దలు మాట్లాడుతూ మానవత్వాన్ని మర్చిపోయి మతానికి మతోన్మాదానికి బానిసై బంగ్లాదేశ్లో హిందువులపై చేస్తున్న హిందూ మహిళలపై చేస్తున్న మానభంగాలు, హింసలను ఖండిస్తూ ఇది ఇలాగే కొనసాగితే భారతదేశంలో కూడా అల్లర్లు చెలరేగి మతకల్లోలాలు అయ్యే ప్రమాదం ఉంది. శాంతియుతంగానే అన్నదమ్ములగా కలిసి ఉండాలి, కానీ మతోన్మాదుల్లా అరాచకాల వల్ల సామాన్యులు పేదవారు బలి అవుతున్నారు. అనేది అందరూ గుర్తించుకొని అందరూ ఐక్యమత్యంగా సమాజంలో అవగాహన కల్పించాలని కోరారు.

# ఘనంగా శివప్రసాద్ జన్మదిన వేడుకలు

**-ఆశీర్వదించిన కుటుంబ సభ్యులు, స్నేహితులు**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** : వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గుడుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిగుర్లపల్లి బందయ్య తనయుడు చిగుర్లపల్లి శివప్రసాద్ జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. శివ ప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని కుటుంబ సభ్యులు, స్నేహితులు పూలమాలవేసి శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. శివ ప్రసాద్ కు నాన్నమ్మ అంతమ్మ, తాత నరసయ్య, అమ్మమ్మ పద్మమ్మ, తాత భీమయ్య, నాన్న బందయ్య, అమ్మ అనసూయ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శివప్రసాద్ పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు శివప్రసాద్ ను ఆశీర్వదిస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా

# స్వచ్ఛ సంకల్పానికి తూట్లు?

**-నిరుపయోగంగా ఉన్న తడి చెత్త, పొడి చెత్త టిన్నులు.**
**-అధికారులు నిర్లక్ష్యం**





**అక్షర విజేత, గోపాలపురం** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన స్వచ్ఛ సంకల్పం కార్యక్రమానికి ఇటు అధికారులు ప్రజాప్రతినిధులు తూట్లు పొడుస్తున్నారు. గత 8 నెలలుగా ప్రభుత్వం అందించిన తడి చెత్త, పొడి చెత్త డబ్బాలోను ఎవరికీ పంపిణీ చేయకుండా ఆయా పంచాయతీ కార్యాలయం లో, రైతు భరోసా కేంద్రాల్లో మగ్గిపోతున్నాయి. వీటి పంపిణీ చేయడంలో జాప్యం ఎందుకు తెలియడం లేదు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఈ మహత్తర కార్యక్రమంలో ప్రజలు భాగ్యస్వామ్యమైన. అధికారులు మాత్రం వాటిని సరిగా అమలు చేయట్లేదు అటూ. మండలం ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు వీటి పంపిణీ పై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ పంపిణీ విషయంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# 78 వ స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రి కళశాల మైదానంలో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ జాతియ జెండా ఆవిష్కరణ చేస్తారు. ఈ వేడుకలకు వచ్చే వీఐపీలకు, స్వాతంత్ర సమరయోధులకు, అధికారులకు, జిల్లా ప్రజలకు, విద్యార్థిని విద్యార్థులకు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రౌండ్లో స్టేజ్ ఏర్పాటు, బారికేడింగ్, డయాస్ డెకరేషన్, మైక్ సెట్, పోలీస్ పెరేడ్ ఏర్పాట్లు, ప్రజా పాలనకు సంబంధించిన తదితర పథకాలపై శకటాలను ప్రదర్శన, పాఠశాల విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన ఏర్పాటు చేయాలని సూచించారు.

వేడుకల నిర్వహణలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా, త్రాగునీరు, మెడికల్ స్టాల్ అందుబాటులో ఉంచాలని అలాగే పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు. మైదానంలో ఎక్కడ ప్లాస్టిక్ బాటిల్ వాడకుండా చర్యలు తీసుకోవాలి. పోలిస్ అధికారులు మైదానం చుట్టూ పకడ్బందీగా బందోబస్తు నిర్వహించాలి. అందరూ అధికారుల సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆదేశించారు.

కలెక్టర్ వెంట ఆర్డిఓ సదానందం, డీఆర్డీఏ పిడి జయదేవ్ ఆర్యా ఎఐ ఐ&పిఆర్ తిరుపతి నాయక్, అర్బన్ తాసిల్దార్ సలీం, మున్సిపల్ కమిషనర్ ప్రేరణ తదితరులు ఉన్నారు.

# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) ఎ నుండి ఎఫ్ మరియు 22 (2) (ఏ) & ( బి), & 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నో 9 ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 16 తారీకు 8 నేల ఉదయం 6:00 నుండి 31 తారీకు-08నేల-ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు తేదీ: 16 తారీకు 8 నేల- ఉదయం 6 గంటల నుండి తేదీ: 31 తారీకు 8 నెల- ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 డి బి (ఎ), 45డి బి (ఏ), 65డి బి (ఏ), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ %డ% కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 188 ఐపీఎస్, సెక్షన్ 70(ఏ), 70(బి) 70 సి, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి




**అక్షర విజేత సిద్దిపేట** బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో అసెంబ్లీ అధ్యక్షుడు పుల్లూరు ఉమేశ్ అధ్యక్షతన సిద్దిపేటలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల మల్లేశం ముదిరాజ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ,రేషన్ కార్డుల కోసం..ఉప సంఘం, కమిటీలు అంటూ కాలపాయన చేసే పనులు మానుకోవాలి. ఎంతో మంది కొత్తగా పెళ్లయిన వారు వలస వెళ్లిన వాళ్లు కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు అద్దె ఇంట్లో ఉన్నవారికి గృహ జ్యోతి వర్తించడం లేదు. గ్యాస్ సబ్సిడీ ఇటీవల రైతు రుణమాఫీ అన్నింటికీ కుటుంబం యూనిట్ రేషన్ కార్డు ఆధారం అంటూ కొర్రీలు పెట్టి అనేకమందిని సంక్షేమ పథకాలకు దూరంగా ఉండేలా చేశారు. తమ సంక్షేమ పథకాలను కర్తరింపు కోసం కొత్త రేషన్ కార్డులు అంటూ డ్రామాను నడుపుతున్నారు. ఇలాంటివి చేసే గత బీఆర్ఏస్ ప్రభుత్వం గాలి లో కొట్టుకొని పోయింది. కాంగ్రెస్ సర్కారు అదే దారి న వెళ్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తోంది. ప్రజల అభిష్టం మేరకు రాష్ట్ర పరిపాలన సాగించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో నాయకులు అసంబ్లీ ఉపాధ్యక్షుడు పంగా బాబూ నంగునూరు మండల అధ్యక్షుడు లింగం, నారాయణరావుపేట మండల అధ్యక్షుడు బండారి శంకర్, సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షుడు హరి కిరణ్ మహేష్, సంపత్ పాల్గొన్నారు.

# హాస్టల్ లను తనికి చేసిన తహసిల్దర్







**అక్షరవిజేత, తరిగొప్పుల :** దేవుడు వరమిచ్చిన పూజారి కనికరించలేదన్న సామెతగా మారింది. రాష్ట్రంలోని హాస్టల్ ల పరిస్థితి.దీంతో మంగళవారం జిల్లాలోని పలు హాస్టల్ లలో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దీంతో అప్రమత్తమైన అధికారులు తరిగొప్పుల మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహం మరియు కేజీబీవీ హెూస్టల్ లో స్థానిక తహసీల్దార్ ఏం. నాగేశ్వర చారి తనిఖీలు నిర్వహించారు. ఈ సంధర్బంగా పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించి మెనూ ను అడిగి తెలుసుకునీ సంతృప్తి చెందారు.కానీ గిరిజన బాలుర వసతి గృహం పూర్తిగా శిధిలావస్థకు చేరడంతో పిల్లలు భయంతో గడుపుతున్నారని తెలుసుకొని నూతన భవన నిర్మాణం కోసం ప్రస్తుత పరిస్థితినీ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అలాగే వంట గది వద్ద వంట కు ఉపయోగించే నీరు మరియు కూరగాయలు, బియ్యం కడిగిన నిరు అంత నిల్వ ఉండి మురికి గుంటలా ఏర్పడి దోమలు ఆవాసం ఉంటున్నాయని దాని ద్వారా విద్యార్థులకు జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున వెంటనే మోరం పోసి గుంట లేకుండా చూడాలని స్థానిక ఇన్చార్జి ఎంపీవో, కార్యదర్శి భాగ్య లక్ష్మి కి తెలిపారు. అదేవిధంగా స్థానిక కస్తూరిబా హాస్టల్ లో సమీప రైతు పొలం దున్నుతున్న సమయంలో విద్యుత్ స్థంభం విరిగిపోవడంతో విద్యుత్ అధికారులతో మాట్లాడి విద్యుత్తు సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.తిరిగి సోమవారం హాస్టల్ లను సందర్శించడానికి వస్తానని అలోపు సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో దేవేందర్ రెడ్డి, ఆర్ఐ రవీందర్ ,ఇన్చార్జి ఎంపీవో, కార్యదర్శి భాగ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆశలకు రాత పరీక్షలు ఎత్తివేయాలి

**-ప్రభుత్వ ఇచ్చిన హామీలు అమలుపరచాలి.**
**-తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి జయలక్ష్మి**




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లా కేంద్రంలోని యాదవ భవనం ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బుచ్చమ్మ అధ్యక్షతన బుధవారంఒకరోజు ఆశ వర్కర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి జయలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 33 సంవత్సరాలుగా మైదాన ప్రాంతంలో గత 19 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారు ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్లు పొందారు. రిజిస్టర్స్ రాయడం సర్వేలు చేయడం ఆన్లైన్ పనిచేయడం బిపి షుగర్ థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారు తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారు వీటితోపాటు గర్భిణీ బాలింతలు చిన్న పిల్లలకు ఇతర ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. కరోనా మహమరి కాలంలో కరోనా నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారు (డబ్ల్యూహెచ్ఓ) ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించింది ఇన్ని పనులు నిర్వహిస్తూ ఇంత సీనియారిటీ ఉన్న ఆశా వర్కర్లకు మళ్లీ కొత్తగా ఎగ్జామ్ నిర్వహించి కొత్తగా ఆశల జ్ఞాపకశక్తిని మళ్లీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే నిర్ణయం ముందుకు తెచ్చి అమలు చేయాలని చూసింది. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆశలు పెద్ద ఎత్తున పోరాటాలు చేశారు. దీంతో ప్రభుత్వం వినికి తగ్గి 2023 జూన్ 5న జరిగిన ఆశల టెలి కాన్ఫరెన్స్ సమావేశంలో మాజీ హెల్త్ మినిస్టర్ హరీష్ రావు ఆశల ఎగ్జామ్ రద్దు చేస్తున్నమని ప్రకటించారు.అసెంబ్లీ ఎన్నికల అనంతరం అనేక హామీలతో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలకు మళ్లీ కొత్త సమస్యలు తేవడం న్యాయం కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు. ఎన్నికల అనంతరం ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశలకు ఇస్తున్న పారితోషకాలను 18 వేలకు పెంచి ఫిక్స్ వేతనంగా నిర్ణయించాలని కోరారు. గతంలో ఇచ్చినట్టు ఆశలకు ప్రతినెల రెండవ తేదీన పారితోషకలు చెల్లించాలని అన్నారు. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించిన ఆశలకు డబ్బులు వెంటనే చెల్లించాలి. టెన్త్, ఓపెన్ టెన్త్ ,ఇంటర్, ఓపెనింగ్ ఇంటర్, డిగ్రీ ,టెట్టు ,గ్రూపు ఒకటి, రెండు తదితర ఎగ్జామ్స్ సందర్భంగా ఆశలకు వేస్తున్న డ్యూటీలకు డబ్బులు చెల్లించాలని. ఆషలకు పని భారం తగ్గించాలని. అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ. ఈ కార్యక్రమంలో సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండ్ల రాజు పుట్ట ఆంజనేయులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి కే సునీత నాయకులు భాగ్య గిరిజ చిట్టెమ్మ అనసూయ జ్యోతి శ్యామల ఇందిరా మంజుల రాధా వినీల తదితరులు పాల్గొన్నారు

# అసెంబ్లీ స్పీకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అశోక్ ముదిరాజ్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను వికారాబాద్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అశోక్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ నాయకుడు అశోక్ ముదిరాజ్ హైదరాబాద్ లోని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు

# ఆగస్టు 22న చలో హైదరాబాద్

## సిపిఐ (ఎం.ఎల్) నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు




**అక్షర విజేత నర్సంపేట/** కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు,ఇండ్లు,ఇంటి స్థలాలను వెంటనే మంజూరు చేయాలని కోరుతూ తదితర ప్రజా డిమాండ్ లతో ఆగస్టు 22వ తేదీన సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద బారీ ర్యాలీ, ధర్నా నిర్వహిస్తున్నా మని, ఈ ప్రజా కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజలను కోరుతూ నర్సంపేటలో చలో హైదరాబాద్ పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు మాట్లాడుతూ,ఇండ్ల స్థలాలు ఇచ్చి, ఇండ్ల నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, పెండింగ్ స్కాలర్షిఫ్, ఫీజు రీయం బర్స్మెంట్ చెల్లించాలని, నిరుద్యోగ ఖాళీలపై శ్వేతపత్రం ప్రకటించి, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని,పోడు సాగుదారులందరికి వెంటనే పట్టాలనూ, సాగు హక్కులనూ కల్పించాలని, ఆటో కార్మికులకు ఏడాదికి రూ? 12 వేలు ఇవ్వాలి, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మహిళలకు,వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన మహాలక్ష్మి, 12 వేల రూపాయలు పెన్షనును వెంటనే అమలు చేయా లని, బీడీ కార్మికుల, ఇతర పెన్షనుదారులకు రూ.4016 లు వెంటనే ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికులకు భద్రత కల్పించాలని,ముఖ్యం గా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాగ్దానం చేసిన వాగ్దానాలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 22.8.2024 న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో శిరిమోజు బద్రాచారీ, రాజేందర్, అడ్డూరి మనోహర చారీ,రవి, కుమార్, జవహార్ లాల్,గాదె రాజు,పుట్ట రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా ఫోన్ వివరాలను సీఈఐఆర్‌లో నమోదు చేయాలి

## - తరిగొప్పుల ఎస్సై శ్వేత



**అక్షరవిజేత, తరిగొప్పుల :** తరిగొప్పుల పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంకుశాపూర్ కు చెందిన జిడికంటి లలిత 5 నెలల క్రితం తరిగొప్పుల నుండి అంకుశాపూర్ కు వెళ్తున్న క్రమంలో తన ఫోన్ ఎక్కడో పడిపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి ఐఎంఈఐ నెంబర్ ఆధారంగా ఫోన్‌ను గుర్తించి బుధవారం బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్వేత మాట్లాడుతూ ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలను సీఈఐఆర్‌లో నమోదు చేయాలన్నారు.దీని ద్వారా ఫోన్‌ను పొందే అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరికైనా మొబైల్ ఫోన్‌లు, అనుమానిత వస్తువులు, ఇతర విలువైన వస్తువులు దొరికితే సమీప పోలీష్ స్టేసన్‌లో అప్పగించాలన్నారు. అంతే కాని అలాంటి వస్తువులను తమ దగ్గర ఉంచడం వల్ల నేరం అవుతుందని అని ఎస్సై శ్వేత తెలిపారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

## ఫార్మా ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్



**అక్షర విజేత నంగునూరు :-** నంగునూర్ మండల పరిధిలోని రాజగోపాల్పేట్ గ్రామానికి చెందిన కాటం రాజయ్య బుధవారం నాడు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు ఫార్మా ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ గాధగోని చక్రధర్ గౌడ్ పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది అలాగే ఇటీవలే పాలమాకుల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన అబ్దుల్ రజాక్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు అలాగే కాంగ్రెస్ నాయకులు వార్డోలు ఐలయ్య తండ్రి వరదలు ఎర్రయ్య మరణించడంతో ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది వీరితో పాటు కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ ఉపాధ్యక్షులు రంగు అశోక్ గౌడ్ పాలమాకుల గ్రామ శాఖ అధ్యక్షులు రాజేందర్ నాయకులు భోగి శ్రీనివాస్ కాటం కనకయ్య శివ లతోపాటు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిపల్లి గ్రామ మహిళా సంఘాలలో జరిగిన అవకతవకలపై డిపిఎం,ఏపీఎం విచారణ



**అక్షర విజేత చిన్నంబావి** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో శ్రమలక్ష్మీ మహిళా సంఘం సభ్యులు తేదీ 25-7-2024 తేదీ రోజున శ్రమలక్ష్మీ మహిళా సంఘం పేరు మీద మాకు తెలియకుండా రెండవ సంఘం ఏర్పాటు చేసి బ్యాంకు లోను తెచ్చుకోవడం పై విచారణ చేయాలని ఏపీఎం కు విలేఖర్ల సమక్షంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. శ్రమలక్ష్మీ మహిళా సంఘం సభ్యులు ఇచ్చిన ఆ వినతి పత్రంపై తేదీ 14-8-24 రోజున డిపిఎం భాషా నాయక్, ఏపిఎం మద్దిలేటి, సీసీ తిరుపతయ్య, సీసీ ఉషణమ్మ, అమ్మాయిపల్లి గ్రామాని సందర్శించి మహిళా సంఘాల్లో జరిగిన అవకతవకలపై సంఘా సభ్యులను విచారణ చేయడం జరిగింది. అలాగే ధనలక్ష్మి మహిళా సంఘం సభ్యురాలు మొలకలపల్లి అక్కలమ్మ కు జరిగిన అన్యాయం డిపీఎం దృష్టికి తీసుకుపోవడం జరిగింది. ఈ విషయంపై స్పందించిన డిపిఎం తక్షణమే అకలమ్మను ధనలక్ష్మి మహిళా సంఘాల్లో కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఏపిఎం మద్దిలేటి, సీసీ తిరుపతయ్యకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గత నాలుగు సంవత్సరాల నుంచి ధనలక్ష్మి మహిళా సంఘ సభ్యురాలు అయినటువంటి మోలకలపల్లి అక్కలమ్మను సంఘంలో కొనసాగించకుండా సంఘం లీడర్లు, గ్రామ సంఘ లీడర్లు అడ్డుపడుతున్నారని మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారంతటకు వారే లోన్లు, బ్యాంకు ఋణలు తెచ్చుకుంటున్నారని నా సంతకం కూడా అడగడం లేదని డిపిఎంకు తెలియజేశారు. ఏపీఎం, సీసీ, గ్రామంలో మహిళా సంఘాల పర్యవేక్షణ చేయక కపోవడం వలన ఇలాంటి అక్రమాలకు తావుతీస్తుందని మహిళా సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అమ్మాయి పల్లి గ్రామానికి వచ్చిన డిపిఎం, ఏపీఎం, సీసీ, శ్రీనిధి లోన్లకు సంబంధించి బ్యాంకు లోన్లు, రుణాలకు సంబంధించి, సంఘాల లావాదేవీలకు సంబంధించి ఎలాంటి సమాచారం తీసుకురాకుండా ఖాళీగా ఉట్టి చేతులతో రావడంతో గ్రామ సంఘ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. అమ్మాయిపల్లి గ్రామానికి వచ్చిన డిపిఎం, ఏపీఎం, సీసీ,వివో బుక్ కీపర్ కు సపోర్ట్ గా మాట్లాడడం మహిళా సంఘాల్లో సభ్యుల్లో ఆందోళన గురవుతున్నారు. శ్రమలక్ష్మీ మహిళా సంఘంలోని 13 మంది సభ్యులు పది నుంచి 20 సంవత్సరాల నుంచి కొనసాగుతున్నారు. ఆ సంఘంలోని ఒక ముగ్గురిని సభ్యులను బయటకు తీసుకొని ఏడు మంది కొత్త సభ్యులను తీసుకొని పది మందిని కలిపి శ్రమలక్ష్మీ మహిళా సంఘం పాత సంఘం అని చెప్పి గ్రామ బుక్ కీపర్ మరియు సిసి తిరుపతయ్య రికార్డు తయారు చేసి బ్యాంకులో లోన్లు ఇప్పించడం జరిగింది. ఈ విషయాన్ని పాత సంఘం సభ్యులు ఏపీఎం గారిని సీసీ గారిని అడగగా మాకు ఏమీ తెలియదు కావాలంటే మీకు కూడా లోను ఇప్పిస్తామని చెప్పడం బాధాకరమైన విషయమని సంఘ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమలక్ష్మి మహిళ సంఘం సభ్యులు, ధనలక్ష్మి మహిళా సంఘం సభ్యురాలు ములకలపల్లి అక్కలమ్మ మహిళా సంఘాలలో మాకు అన్యాయం జరిగిందని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ సభ్యుల దృష్టికి తీసుకురావడంతో సంస్థ ఆదేశానుసారం కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఉమ్మడి మహబూబ్ నగర్ ఇన్చార్జ్ చారకొండ బాబు డిపిఎం అమ్మాయిపల్లి గ్రామంలో మహిళా సంఘాల విచారణ చేసే ప్రదేశానికి సి సి ఆర్ సంస్థ సభ్యులు వెళ్లడం జరిగింది. మహిళా సంఘాలకు జరిగిన అన్యాయంపై డిపిఎం భాషా నాయక్, ఏపిఎం మద్దిలేటి, సీసీ తిరుపతయ్య అధికారులను వివరణ అడగడం జరిగింది. అక్కడ ఉన్న వివో బుక్కీపర్ అధికారుల ద్వారా ఎలాంటి సమాచారం ఇవ్వనియా కుండా అడ్డుపడుతూ, మీరెవరు అడగడానికి అని మీకు ఎవరైతే సమాచారం ఇచ్చారో వారిని అడగండి మమ్మల్ని అడగవద్దు మీరు ఈడికి రావద్దు అని దూషించడం గర్జించడం జరిగింది. ఈ విషయంపై జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, చూస్తూ ప్రేక్షక పాత్ర వహిస్తు ఉంటున్నారే తప్ప బుక్ కీపర్ మీరు వారు అడిగిన వాటికీ మాత్రమే సమాధానం చెప్పండి కానీ అలా దూషించడం గర్జించడం సరికాదు అని చెప్పడం లేదు, అన్యాయం జరిగిన సంఘ సభ్యుల ఆవేదన చెప్పుకోవడానికి వస్తే ఆ సంఘం సభ్యులు కాకుండా వేరే సంఘ సభ్యులను తీసుకొచ్చి గొడవలకు దారి తీశారు. వివో బుక్కీపర్ సమస్యను పక్కదో పట్టించే విధంగా వ్యవహరించారు. జిల్లాస్థాయి మండల స్థాయి అధికారులు శ్రమలక్ష్మీ మహిళా సంఘానికి మీరు మా మాట వింటే మీకు మళ్ళీ కొత్త లోన్లు ఇప్పిస్తామని చెప్పడం జరిగింది. జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోకుండా డిపిఎం, ఏపీఎం, సీసీ ఇలా చెప్పడం చాలా బాధాకరమైన విషయమని సంఘ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


# రైతుల నేస్తం కాంగ్రెస్ ప్రభుత్వం

**-రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే -నెలలోపే దోర్నాల్ బ్రిడ్జి పనులు పూర్తి చేస్తాం**

**-గ్రామాలలో నీటి కొరత లేకుండా ప్రత్యేక చొరవ -పార్టీ ఎదుగుదల కోసం కృషిచేసిన వారికే మార్కెట్ కమిటీ చైర్మన్**

**-స్పీకర్ సహకారంతో ధారూర్ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం**

**-కాంగ్రెస్ పార్టీ ధారూర్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి విజయభాస్కర్ రెడ్డి**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** రైతుల నేస్తం కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ధారూర్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం ధారూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి విజయభాస్కర్ రెడ్డి అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, రైతుల నేస్తం కాంగ్రెస్ ప్రభుత్వమని, రైతులకు అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలో మూడు విడతలుగా రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ధారూర్ మండల పరిధిలో ఉన్న రైతులకు మొదటి విడతలో లక్ష లోపు ఉన్నవారికి 2766 మందికి 14 కోట్ల 88 లక్షల 43 వేల 105 రూపాయల రుణమాఫీ జరిగిందని, 2వ విడతలో అదనంగా లక్ష 50 వేల లోపు ఉన్నవారికి సుమారు 11 వందల మందికి రుణమాఫీ జరిగిందని అన్నారు.3వ విడుతలో రెండు లక్షల లోపు రుణమాఫీ ఉన్న 690 మందికి సుమారు 25 కోట్లు రుణమాఫీ జరుగుతుందని, మొత్తం మండల పరిధిలోని సుమారు 4 వేల మంది రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. గత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన స్కీములను కంటిన్యూ చేస్తూ ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు.

### నెలలోపే దోర్నాల్ బ్రిడ్జి పనులు పూర్తి చేస్తాం

నెలలోపే దోర్నాల్ బ్రిడ్జి పనులను పూర్తి చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం ప్రజల సౌకర్యం కోసం బ్రిడ్జిల నిర్మాణానికి కృషి చేయలేదని అన్నారు. దోర్నాల్ బ్రిడ్జి కోసం గత ప్రభుత్వం చెల్లించలేని కోటి యాభై లక్షల బకాయిలను చెల్లించామని, మరొక్క కోటి 50 లక్షల రూపాయలను వెచ్చించి దోర్నాల్ బ్రిడ్జి పనులు నెలలోపే పూర్తి చేస్తామని అన్నారు. దోర్నాల్ బ్రిడ్జి పనులు పూర్తి అయితే ఆయా గ్రామాలకు వెళ్లే ప్రజల కష్టాలు తీరుతాయని అన్నారు. గత ప్రభుత్వం దోర్నాల్ బ్రిడ్జి నిర్మాణం కోసం చొరవ చూపలేదని వికారాబాద్ ఎమ్మెల్యే అసెంబ్లీ స్పీకర్ చొరవతో నెలలోపే బ్రిడ్జి పనులను పూర్తి చేస్తామని అన్నారు.

### గ్రామాలలో నీటి కొరత లేకుండా చూస్తున్నాం

ధారూర్ మండల పరిధిలోని 32 గ్రామ పంచాయతీలలో నీటి సమస్య కోసం ఎంక్వైర్ చేయించి ప్రజలకు నీటి సమస్య ఉండరాదనే సదుద్దేశంతో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో 25 బోర్లు వేయించామని అన్నారు.

### అసెంబ్లీ స్పీకర్ సహకారంతో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

వికారాబాద్ ఎమ్మెల్యే,అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. స్పీకర్ ప్రత్యేక చొరవతో మండల పరిధిలోని చెరువుల మరమ్మత్తు కోసం ఇప్పటికే 180 కోట్లు మంజూరు చేశారని అన్నారు. ప్రజల రవాణా వ్యవస్థ బాగుపడడానికి వికారాబాద్ నుండి తాండూర్ వరకు రోడ్డు పనుల నిమిత్తం 120 కోట్లు మంజూరు అయ్యాయని అన్నారు. మండల పరిధిలో అన్ని గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించామని, భవిష్యత్తులో స్పీకర్ సహకారంతో ప్రతి గ్రామపంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలు అభివృద్ధి జరగడానికి భవిష్యత్తులో అసెంబ్లీ స్పీకర్ అధిక నిధులు కేటాయిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

### పార్టీ ఎదుగుదల కోసం కష్టపడ్డ వారికే మార్కెట్ కమిటీ చైర్మన్

కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేసిన వారికే ధారూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కుతుందని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేసిన వారిని గుర్తించి వారికే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇస్తారని అన్నారు.

# బాలికల గురుకుల పాఠశాల,కళాశాలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తనిఖీ



**అక్షర విజేత సిద్దిపేట** గురుకుల పాఠశాలలో వివిధ తరగతి గదులను పరిశీలించారు. పాఠశాలలో ఎమైన సమస్యలు ఉన్నాయని సిబ్బందిని అడగగా పాఠశాల చుట్టూ 20 మీటర్ల మేర ప్రహరీ గోడ లేక కుక్కలు, పందులు లోపలికి వస్తున్నాయని, విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు సదుపాయాం, తాగునీటి వసతి కల్పించాలని కలెక్టర్ కి తెలిపారు. ఒక్కొక్కటిగా అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముందుగా ప్రహరీ గోడ, సరిపడా మరుగుదొడ్లకు ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఈడబ్ల్యుఐడీసీ ఏఈ నీ వీటికి సంబంధించిన మ్యాప్ లు, ఎస్టిమేట్ ను తయారు చెయ్యామని తెలపాలన్నారు. డైనింగ్ హాల్ ను పరిశీలించారు . విద్యార్థులతో మాట్లాడారు వారంలో ఎన్నిసార్లు భోజనంలో గుడ్లు పెడతారని అడగగా మూడుసార్లు పెడతారని నిన్ననే పెట్టారని కలెక్టర్ కు విద్యార్థులు తెలిపారు. విద్యార్థుల కోసం వండిన రైస్, సాంబార్, చికెన్ క్రరీ, పెరుగు లను క్షుణ్ణంగా పరిశీలించారు. వంట పదార్థాలు నాణ్యమైన వాడాలని విద్యార్థులు రుచికరమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. ఈ పాఠశాల ప్రాంగణం మొత్తం ప్రశాంతమైన వాతావరణంలో ఉంది ఈ అహ్లాదకరమైన ప్రాంతంలో విద్యార్థులు ఎలాంటి అసౌకర్యానికైనా గురైన తన దృష్టికి తీసుకురావాలి. ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కఠోర శ్రమతో ఆ లక్ష్యాలను చేరుకునే విధంగా విద్యాభ్యాసం సాగాలని దాని వల్ల ఈ పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు వస్తుందని విద్యార్థులకు సూచించారు.

పాఠశాల ఆవరణలో వర్షపు నీరు మరియు డ్రైనేజీ నీరు ఆగిన చోట ఇంకుడు గుంత ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ కి తెలిపారు. కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపల్ మార్థ మరియు సిబ్బంది, అర్బన్ ఎంపిడిఓ, ఎంపిఓ తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలి జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్

**అక్షర విజేత సిద్దిపేట** : జిల్లా అడిషనల్ కలెక్టర్ దుబ్బాక మండలంలోని తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా, వర్షాలు కురుస్తున్న సమయంలో వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల, నీరు కలుషితమై, నీరు నిలువ ఉండడంతో దోమలు అభివృద్ధి చెందుతాయని,తద్వారా దోమలు ఇంట్లోకి ప్రవేశించి దోమలు కుట్టడం ద్వారా సంక్రమించే (మలేరియా, డెంగ్యూ, చికెన్ గన్యా, ఫైలేరియా, మెదడువాపు, విష జ్వరాలు సంక్రమించే అవకాశం ఉందని, అదేవిధంగా కలుషిత నీరు త్రాగడం వల్ల డయేరియా వాంతులు వచ్చే ప్రమాదం ఉందని,ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, తిమ్మాపూర్ ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి, వారికి అందుతున్న సేవల గురించి సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకొని, సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపైన అవగాహన కల్పించారు, జ్వరాలు (డెంగ్యూ/వైరల్/మలేరియా/) గురించి సిబ్బందిని ఆరా తీశారు ఇమ్యునైజేషన్ సెషన్‌ను పరిశీలించారు మరియు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డా.కె.ఆనంద్, డిప్యూటీ సివిల్ సర్జన్/పీఓ-ఎంహెచ్ఎన్, డాక్టర్ ఎన్.రేవతి డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ సిద్దిపేట, డాక్టర్ ఎం.శ్రీనివాస్, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ గజ్వేల్, తహశీల్దార్, ఎంపీడీఓ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి అవసరమైన మేరకు మొబైల్స్ ఉపయోగించాలి

## రాజగోపాల్ పేట ఎస్ఐ ఎండి ఆసిఫ్



**అక్షర విజేత నంగునూరు:-** నంగునూరు మండలం రాజగోపాలపేట జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన రాజగోపాలపేట ఎస్ఐ అసిఫ్, సిద్దిపేట షీటీమ్ బృందం అవగాహన కల్పిస్తూ మాట్లాడుతూ అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలిచదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదుగుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ఎలాంటివివరాలతెలుపవద్దునూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందిసైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించాలని సూచించారు. ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్కు లేదా హెడ్మాస్టర్ కు తెలియపరచాలి. లేకపోతే పోలీసులకు కానీ షీ టీమ్స్ ను కానీ సంప్రదించాలని సూచించారు. ఎవరైనా కావాలని వ్యక్తులు చేష్టలు చేసిన అవమానకరంగా మాట్లాడిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఫోన్ చేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. పిల్లలు మహిళలు మౌనం వేడి ముందుకు సాగాలని తెలిపారు. మగవారితో ఏ సమస్య ఉన్నా వెంటనే తెలుపాలని అది మనసులో ఉంచుకొని మనోవేదనకు గురికా వద్దని సూచించారు. సమస్యను చెప్తూనే మనసు కుదుటపడుతుందని అధికారులకు కూడా సమస్యను పరిష్కరించే మార్గాలు దొరుకుతాయని తెలిపారు. క్రమశిక్షణ, ఉన్నతనమైన లక్షణాలు జీవితంపై ఒక గోల్ తో ముందుకు సాగాలని సూచించారు.షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ కనకయ్య, అధ్యాపకులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. తదితరులు పాల్గొన్నారు



# పిసిఆర్ పోలీస్ కంట్రోల్ రూమ్ నూతన ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన పి.మల్లేష్ గౌడ్



**అక్షర విజేత సిద్దిపేట :** పిసిఆర్ పోలీస్ కంట్రోల్ రూమ్ నూతన ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన పి మల్లేష్ గౌడ్, తదానంతరం బుధవారం రోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్.ని కలసి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో అభినందించి.పోలీస్ కంట్రోల్ రూమ్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి, వచ్చే ప్రతి ఫోన్ కాల్ కు ప్రజలతో మర్యాదగా మాట్లాడి వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించడంలో ఎలాంటి జాప్యం చేయకూడదని తెలిపారు. పోలీస్ కంట్రోల్ రూమ్ విధులు చాలా ముఖ్యమని విధులు నిర్వహించే సిబ్బందిని ప్రతిరోజు మానిటర్ చేయాలని సూచించారు. పోలీస్ కంట్రోల్ రూమ్ లో విధులు నిర్వహించే సిబ్బంది 27X7 అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు.

# 108 ఆధ్వర్యంలో సుఖ ప్రసవం



**అక్షర విజేత అదిలాబాద్:** గాదిగూడ మండలంలోని అడ్మియన్ గ్రామానికి చెందిన నిండు గర్భిణి మేస్రం రంభ బాయి w/o లక్ష్మణ్, వయస్సు 29, పురిటినొప్పులు ఎక్కువ కావడం తో అత్యవసర సేవల నిమిత్తం అదిలాబాద్ రిమ్స్ హాస్పిటల్ కి 108 వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యలో విపరీతమైన నొప్పులు రావడంతో బంగారిగూడ సమీపంలో ఆమె సహజ డెలివరీ చేయడం జరిగింది. ఆ తల్లి పండంటి పాప జన్మనిచ్చింది, అనంతరం రిమ్స్ హాస్పిటల్ అదిలాబాద్ తీసుకువెళ్లి అడ్మిట్ చేశారు. ప్రస్తుతం తల్లి,పాప ఆరోగ్యంగా క్షేమంగా ఉన్నట్లు ఈఎంటి, కిలారి సంతోష్ ,పైలట్ ఆత్రం నాందేవ్ తెలిపారు. ఇందుకుగాను కుటుంబ సభ్యులు మరియు హాస్పిటల్స్ సిబ్బంది , తదితరులు108 సిబ్బందిని అభినందించారు.

# మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ బాలికల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**అక్షర విజేత,మానకొండూరు:** మానకొండూరు నియోజకవర్గం, తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ బాలికల పాఠశాలను ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్య నారాయణ, జిల్లా కలెక్టర్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఎమ్మెల్యే మరియు కలెక్టర్ కు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. పాఠశాల మొత్తం సందర్శించి ఉపాధ్యాయులు మరియు ప్రిన్సిపాల్ తో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులకు క్లాస్ జరుగుతున్న సబ్జెక్ పై పలు ప్రశ్నలు అడుగగా విద్యార్థులు చక్కగా సమాధానం చెప్పడంతో వారిని అభినందించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు వంట చేసే వంటగదిని సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ..భోజనం ఎలా ఉంది, నాణ్యమైన భోజనం అందుతుందా..? లేదా..? పాఠశాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

# నేటి నుంచి హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే అంతే సంగతులు

-ట్రాఫిక్ ఏ సీ పి నారాయణ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 15 నుండి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని ట్రాఫిక్ ఏసిపి నారాయణప్రజలకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గురువారం నుంచి నిజామాబాద్ నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించి తమ ప్రయాణాలు కొనసాగించాలని ఆయన అన్నారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదంలో ప్రజలు, వాహనదారులు తమ విలువైన ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని ఆయన అన్నారు. తమ పోలీస్ శాఖలు పనిచేస్తున్న ఉద్యోగులు కూడా హెల్మెట్ ధరించి విధులకు హాజరుకావాలని, పట్టుబడితే పోలీస్ శాఖ ఉద్యోగులను కూడా జరిమానా విధించడంతోపాటు వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఇతర సాధారణ ప్రజలు కూడా తమ తనిఖీలను పట్టుబడితే జరిమానా విధించి వాహనాన్ని సీజ్ చేసి ఆర్టీవో కార్యాలయానికి పంపించడం జరుగుతుందన్నారు..

# భార్యపై అనుమానంతో కత్తితో పొడిచిన భర్త

## చనిపోయిందని ఉరివేసుకొని భర్త మృతి



అక్షర విజేత కృష్ణ : కృష్ణ మండల పరిధిలోని ముడుమాల్ గ్రామం భర్త భార్యపై అనుమానంతో కత్తితో దాడి చేసి భార్య మృతి చెందింది అనుకొని భర్త ఉరివేసుకుని మృతి చెందిన వైనం కొన ఊపిరితో ఉన్న భార్య ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మధ్యలోభార్య మృతి చెందినది భార్యాభర్తలను మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం కొరకు తరలించామని ఎస్ఐ నవీద్ తెలిపారు ఇంకా పూర్తి వివరాలు తెలియల్సి ఉంది అని ధర్యాప్తు చేస్తామని ఎస్ఐ నవీద్ తెలిపారు

# రోజురోజుకు ఉధృతం అవుతున్న జూడాల ఆందోళన

-సిబిఐ నిష్పక్షపాతంగా విచారణ జరపాలి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : పశ్చిమ బెంగాల్ లోని కొలకత్తలో ఆర్జికర్ మెడికల్ కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థిని మొమ్మిద పై ఇటీవల జరిగిన అత్యాచారం, హత్యకు నిరసనగా జూనియర్ డాక్టర్స్ (జూడ) అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎదుట నిజామాబాద్ జిల్లా జూడ అధ్యక్షుడు జితిన్ మాట్లాడుతూ కొలకత్తలోని ఆర్జికర్ మెడికల్ కాలేజీ క్యాంపస్ లో రెండవ సంవత్సరం పిజి విద్యార్థిని దారుణంగా చంపడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్టును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం ఈ కేసును సిబిఐకి అప్పగించడం హర్షనీయమని, సిబిఐ నిష్పక్షిపాతంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జూనియర్ డాక్టర్ల వైద్య సంఘం అడ్వైజర్ ప్రణయ్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రమ్య, మహిళా జూనియర్ డాక్టర్లు గ్రీష్మ తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ లో జరుగుతున్న దాడులను నిరసిస్తూ విధులు బహిష్కరించిన న్యాయవాదులు



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : బంగ్లాదేశ్ లో హిందూవులపై జరుగుతున్న హత్యలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ఆఫ్ ఫెడరేషన్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు బుధవారం నిజామాబాద్ బార్ అసోసియేషనన్ అధ్యక్షులు జగన్మోహన్ గౌడ్ అధ్యక్షతన అత్యవసర సమావేశమై బంగ్లాదేశ్ లో హిందువులపై హత్య దాడులను ఖండిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం జిల్లా కోర్ట్ ప్రధాన గేటు ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులపై హత్యలు, దాడులు ఆస్తులు ధ్వంసం చేయడాన్ని బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అరాచకాలపై అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాలు, రాజకీయ పార్టీలు స్పందించకపోవడం శోచనీయమన్నారు. నిరాశ్రయులైన హిందువులకు భారత ప్రభుత్వం ఆశ్రయం కల్పించి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యుడు ఎం.రాజేందర్ రెడ్డి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, సంయుక్త కార్యదర్శి దంపల్ సురేష్, లైబ్రరీ కార్యదర్శి పిల్లి శ్రీకాంత్, న్యాయవాదులు పడిగల వెంకటేశ్వర్, యెర్రం విఘ్నేష్, తుల గంగాధర్, మానిక్ రాజ్, బిట్ల రవి, విశ్వక్, సేవ్ మధు, అరెటి నారాయణ, దేవదాస్, పుణ్యారాజ్, బాలాజీ, ఆశనారాయణ, రావిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికను. కబ్జా చేస్తున్నాం అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు ఇది సరైనది కాదు: పుస్కూరి పవన్ రావు.



అక్షర విజేత మందమర్రి ఊరు మందమర్రిలో పుష్కూరి పవన్ రావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మందమర్రి పరిసర ప్రాంతమైన 129/2 సర్వేనెంబర్ లో గల భూమి ని యాపల్ బస్టాండ్ ప్రాంత ప్రజలకు సంబంధించి స్మశాన వాటికను కబ్జా చేస్తున్నామని. మాపై స్థానిక పెద్దమనుషులు .తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు .ఇది సరైనది కాదు.ఆ భూమి మా తాతల నుండి వచ్చిన ఆస్తి సర్వే నంబర్ 129/2, లో 46.1000ల భూమి కలదు. గతంలో మా భూమిలో సింగరేణి సంబంధిత భూమి పోగా కొంత భూమిలో మందమర్రి, యాపల్, సంబంధిత ప్రాంత ప్రజలు మా భూమిలోనే స్మశాన వాటికను దాదాపు రెండు నుంచి మూడు ఎకరాల పరిధిలో ఉపయోగించుకుంటున్నారు. మేము ఆ స్థలంలో స్మారక కట్టడాలను కూల్చివేతకు ప్రయత్నించలేదు. మాకు సంబంధిత మా సర్వే నెంబర్లలోని భూమిని చదును చేస్తుండగా కొందరు రాజకీయ నాయకులు కావలుసుకొని స్మశాన వాటిక కబ్జా చేస్తున్నారని మా పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. మేము స్వచ్ఛందంగా స్మశాన వాటికకు ఇచ్చిన భూమి. అవసరమైతే ఇంకొంచెం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాము, స్మశాన వాటికకు అవసరమైతే అభివృద్ధి పనులు కూడా ఏమైనా ఉంటే మేము చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. స్మశాన వాటిక సంబంధించిన భూమిని వదిలేసే మా భూమిని మేము తీసుకుంటున్నాం. దీనికి సంబంధించిన రెవెన్యూ అధికారులు, మున్సిపల్ పోలీసు అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# నగరపాలక సంస్థ సిబ్బందిచే సమగ్రత ప్రతిజ్ఞ



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నగరపాలక సంస్థ ఉద్యోగుల మీద వివిధ ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో బుధవారం కమిషనర్ మంద మకరంద్ అన్ని విభాగాల ఉద్యోగులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి సిబ్బంది పాటించాల్సిన నియమావళి గురించి తెలియజేసి అతిక్రమిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విధులలో ఎలాంటి పొరపాట్లు, అవినీతి చేయబోమని సిబ్బందిచే సమగ్రత ప్రతిజ్ఞ చేయించారు.

# వాహనాల తనిఖీ నిర్వహించిన పోలీసులు



అక్షర విజేత పిట్లం : కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రానికి సమీపంలో పిట్లం సబ్ ఇన్స్పెక్టర్ ఎన్ రాజు ఆదేశాల మేరకు ఏ ఎస్ ఐ లింబాద్రి గారి ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేసినట్టు ఏఎస్ఐ లింబాద్రి తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన చోదకులు వాహనాలకు సంబంధించినటువంటి ఇన్సూరెన్స్ పత్రాలు బండి ఆర్ సి మరియు హెల్మెట్ డ్రైవింగ్ లైసెన్స్ కంపల్సరీ వెంట తెచ్చుకోవాలని తెలియజేశారు బండికి వెనుక వైపు ముందు వైపు నెంబర్ ప్లేట్ కనిపించే విధంగా రెండు కూడా ఉండాలని ఆయన ఈ సందర్భంగా వాహనదారులకు సూచించారు ఒకవేళ లేనిచో చలాన్ వేస్తామని వీలైతే వాహనాలను సీజ్ చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఆయన వెంట. కానిస్టేబుల్ మహేందర్. నాగరాజు వికాస్ గౌడ్ తదితరులు ఈ వాహనాల తనిఖీలు పాల్గొన్నారు

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కేటీఆర్ ను జన్మదినం సందర్భంగా కలిసిన నరేష్ నాయక్ !!



అక్షర విజేత శివంపేట. : టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నుమాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను భీమ్లా తాండ యూత్ ప్రెసిడెంట్ నరేష్ నాయక్ మరిదాపూర్వకంగా తన జన్మదిన సందర్భంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ నాయక్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కేసీఆర్ పాలన ఎంతో అభివృద్ధి కార్యక్రమాలను అందించడం జరిగిందని యూత్ ప్రెసిడెంట్ నరేష్ అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ పాలన ప్రజలకు ఉచిత 24 గంటల కరెంటు మరియు రైతులకు 5 లక్షల రూపాయల రైతు బీమా అందించడం జరిగింది. కళ్యాణ లక్ష్మి పథకాలను కూడా పేదింటి ఆడపిల్లకు ఎంతోమందికి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిం చడం జరిగింది. ఇలాంటి పథకాలు కేవలం కేసీఆర్ ప్రభుత్వ పాలనతోటే సహజమని యూత్ ప్రెసిడెంట్ నరేష్ నాయక్ తెలిపారు.భీమ్లా తండా యూత్ ప్రెసిడెంట్ నరేష్ నాయక్ తన జన్మదినం సందర్భంగా కేసీఆర్ మరియు కేటీఆర్ గారిని ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవేందర్, సురేష్ ,రమేష్, దేవు, శ్రీను, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

# వాల్టా చట్టం ద్వారా ప్రభుత్వానికి 'భారీ' ఆదాయం

-అక్రమ ఇసుక రవాణాకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నాం.. తాహసిల్దార్



అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి బిచ్కుంద మండలానికి తహసీల్దార్గా సురేష్ బాధ్యతలు స్వీకరించినప్పటినుండి ఇప్పటివరకు దాదాపుగా ఆరు నెలల వ్యవధిలో వాల్టా చట్టం కింద అక్రమ ఇసుక వేలం ద్వారా ప్రభుత్వ ఖజానాకు 12,20,015 లక్షలు భారీ ఆదాయం సమకూరినట్టు తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా బాధ్యతలు స్వీకరించిన ఆరు నెలల లోపే భారీ ఆదాయం సమకూరడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలువురు అధికారులు ఇదే మండలానికి పనిచేసినప్పటికీ ఇంత భారీ ఆదాయం సమకూరలేదు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టడానికి ప్రస్తుత తాహసిల్దార్ సురేష్ గత కొన్ని నెలలుగా రాత్రి వేళలో రెవెన్యూ సిబ్బందిని పెట్టి పకడ్బందీగా పహారా నిర్వహించి అక్రమ ఇసుక డంపులను, వాహనాలను సీజ్ చేసి జరిమానాలు విధించి ప్రభుత్వ ఖజానాకు ఆదాయాన్ని సమకూరుస్తున్నారు.ఇకపై అక్రమ ఇసుక రవాణా జరిగితే కఠిన చర్యలు తీసుకొని భారీ మొత్తంలో జరిమానా విధిస్తామన్నారు.

# ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి సేవలు అభినందనీయం

## -రిటైర్డ్ హైకోర్టు జస్టిస్ బెజ్జారం చంద్రకుమార్ వెల్లడి



**అక్షర విజేత, మోర్తాడ్ :** సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా, చేస్తున్న సామాజిక సేవలు, న్యాయ సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ బెజ్జారం చంద్రకుమార్ కొనియాడారు. బుధవారం అబిడ్స్ లోని హెూటల్ రీగల్లో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను, సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో, హైదరాబాద్ సిటీ చైర్మన్ మారుపాక సతీష్ కుమార్ సహకారంతో ఘనంగా నిర్వహించడం జరిగింది అని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ కు చెందిన జాతీయ చైర్మన్ మామిడాల మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ బెజ్జారం చంద్రకుమార్, ప్రముఖ సైకాలజిస్ట్, హిప్నో థెరపిస్ట్ డాక్టర్ పద్మ కమలాకర్ హాజరయ్యారు అయ్యారని జాతీయ సోషల్ జస్టిస్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ మామిడాల మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణ కోసం, ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి ప్రతినిధులు ఎంతగానో కృషి చేస్తున్నారని అభినందించడం జరిగిందన్నారు. కొప్పుల విజయ్ కుమార్ అడుగుజాడల్లో, కొన్ని వేల మంది ఎన్నో ప్రాంతాల్లో మంచి సేవా కార్యక్రమాలు చేయడం, ప్రతి ఒక్కరూ సమాజానికి మంచి చేయాలని ముందుకు రావడం గొప్ప విషయం అని అన్నారు. అందరూ కలిసి కట్టుగా పని చేయాలన్నారు. స్వాతంత్ర్యం అంటే ప్రతి ఒక్కరూ ఎటువంటి పక్షపాతం లేకుండ,స్వేచ్ఛగా జీవించడం, ఇతరులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా,జీవించడం ముఖ్యం అని అన్నారు. డా. హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ విజయ్ కుమార్లోనే విజయం ఉందన్నారు. కొప్పుల విజయ్ కుమార్, మరియు అన్నీ జిల్లాల హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు ,ఇంతవరకు ఎక్కడా లేని విధంగా ఇంతటి విశేష జన వాహిని మధ్య, రాజ్యాంగం బద్ధమైన లీగల్ సమావేశాలు ఏర్పాటు చేయడం, చాలా ఆనందంగా ఉందన్నారు. గృహ నిర్భంధం, వేధింపులు, బాలకార్మికుల నివారణకు కృషి చేయడం, ప్రభుత్వ ఆస్తులను కాపాడడం, అంటరానితనం నిషేదించడం, మహిళలు, చిన్నపిల్లలు అక్రమ రవాణా ను అరికట్టడం, బ్రూణ హత్యలు జరగకుండా చూడడం ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు కొప్పుల విజయ్ కుమార్ సలహాలు, సూచనలతో, అలాగే నేషనల్ జనరల్ సెక్రటరీ మామిడాల మనోహర్, నేషనల్ బోర్డు కమిటీ మెంబెర్ డా. మార్గం విజయ్ పటేల్, సౌత్ ఇండియా చైర్మన్ డా. జి.హన్మ గౌడ్, తెలంగాణా రాష్ట్ర చైర్మన్ డా. నోముల సంపత్ గౌడ్ లు ఎంతోమంది భాదితులకు న్యాయ సహాయం అందించి ఆదర్శంగా నిలబడడం జరిగిందన్నారు. అనంతరం డా కొప్పుల విజయ్ కుమార్ మాట్లాడుతూ, అన్నీ రాష్ట్రాల్లో సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సేవలను విస్తరింప చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు మనమందరం కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ రాజ్యాంగ ఫలాలు దక్కాలన్నారు. మన హక్కులను మనము అడిగే ముందు, మన భాద్యతలు కూడా తెలుసుకోవాలని సూచించారు. ఎక్కడైనా, ఎవరైనా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడితే, చట్టభద్ధంగా మేము కేసులను జాతీయ మానవ హక్కుల కమీషన్ లో దాఖలు చేస్తామని తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలను అందించిన వారిని ప్రోత్సాహస్తూ వారికి నేషనల్ అచీవర్స్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి. నవీన్ కుమార్, సెక్రటరీ బి. దత్తద్రి గౌడ్, రాష్ట్ర డైరెక్టర్ బి. సుధాకర్, తెలంగాణా రాష్ట్ర మహిళా విభాగం చైర్మన్ పి. రాజేశ్వరి, ప్రెసిడెంట్ నవ్య శ్రీ, రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ కె. మధుకర్, ఆర్ టీ. ఐ సెల్ చైర్మన్ నారాయణ, ఫ్యామిలీ డిస్ప్యూట్ మరియు ప్రివెన్షన్ సెల్ చైర్మన్ ఎం. రాజా గౌడ్, కర్నూల్ జిల్లా మహిళా విభాగం చైర్మన్. డా. అంబడీపూడి మారుతి, మాక్బుల్ జాన్ , భవాని, సతీష్, హైదరాబాద్ సిటీ జాయింట్ సెక్రటరీ వి.గౌతమ్ రెడ్డి, హైదరాబాద్ ప్రెసిడెంట్ ఎం.డి బసీరుద్దిన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ట్రెజరర్ ఎం.డి. గౌస్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీ చర్యలు

## -ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వర్షాకాలంలో ప్రబలే సీజన్ వ్యాధులను నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వ్యాధులు ప్రబలకముందే క్షేత్రస్థాయిలో అన్ని చోట్ల ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని హితవు పలికారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలు, పచ్చదనం - పరిశుభ్రత అంశాలపై సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి సీ.ఎస్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఆయా జిల్లాల వారీగా మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా, విషజ్వరాల పరిస్థితి గురించి ఆరా తీశారు. రాష్ట్రంలో ఈ సీజన్లో ఇప్పటివరకు 3698 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని తెలుపుతూ, ఒకింత వేగంగా విస్తరిస్తున్న13 జిల్లాలలో ఈ వ్యాధిని నియంత్రించేందుకు క్షేత్రస్థాయిలో విస్తృత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖతో పాటు మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖలు కూడా పరస్పర సమన్వయంతో పని చేస్తూ, సీజనల్ వ్యాధుల నివారణకు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరిస్తూ, అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఓపెన్ ప్లాట్లు, జనావాసాల మధ్య ఎక్కడైనా నీరు నిల్వ ఉన్నట్లు గమనిస్తే ఆయిల్ బాల్స్ వేయాలని, గంబూషియా చేప పిల్లలను వదలాలని, పిచికారీ మందు వేయించాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయించాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని, వ్యాధుల పరిస్థితిపై రోజువారీగా నివేదికలు తెప్పించుకుని నిశిత పర్యవేక్షణ జరపాలని అన్నారు. డెంగ్యూ కేసు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని, పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. జిల్లా, రెవెన్యూ డివిజన్, పీ.హెచ్.సీ ల స్థాయిలో రాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయాలని, ఎక్కడైనా సీజనల్ వ్యాధులు ప్రబలితే ఈ బృందాలు తక్షణమే స్పందించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, అన్ని నివాస గృహాలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో డ్రై డే చేపట్టి, నిలువ నీటినంతటిని బయట పారబోసి దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటిని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు సందర్శించాలని, ఇంటి లోపల, పరిసరాలలో నిలువ నీరు, చెత్త చెదారం లేకుండా చూసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు శుచి, శుభ్రతతో కూడిన భోజనం అందిస్తూ, ప్రతి ఒక్కరు చేతులు శుభ్రంగా కడుక్కునేలా వారికి జాగ్రత్తలు సూచించాలని, విద్యార్థులు ఆరోగ్యాల పట్ల అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ క్షేత్రస్థాయి సిబ్బంది పర్యవేక్షణ తప్పనిసరి ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పాటు ప్రైవేట్ ఆసుపత్రులలో నమోదయ్యే సీజనల్ కేసుల వివరాలను కూడా సేకరించాలని ఆదేశించారు. ప్రైవేట్ హాస్పిటల్స్ ను సందర్శించి, నిబంధనలకు అనుగుణంగానే నిర్వహిస్తున్నారా? అన్నది పరిశీలించాలన్నారు. అవసరం లేకపోయినా టెస్టుల పేరుతో ప్రజలను ఆర్థికంగా నష్టపరుస్తూ, డెంగ్యూ వంటి వ్యాధుల పేరిట అనవసర భయాందోళనలకు గురిచేసే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగానే ఫీజులు వసూలు చేసేలా పర్యవేక్షణ జరపాలని, ప్రతి ఆసుపత్రిలో తప్పనిసరిగా ఫీజుల వివరాలతో కూడిన బోర్డులు ఉండేలా చూడాలన్నారు. కాగా, ఈ నెల 5 నుండి 9 వ తేదీ వరకు నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ఎంతో సత్ఫలితాలు అందించిందని సీ.ఎస్ శాంతికుమారి అన్నారు. దీనిని నిరంతరం కొనసాగిస్తూ, పల్లెలు, పట్టణాలలో పారిశుధ్య వ్యవస్థను మరింతగా మెరుగుపర్చేలా, పచ్చదనాన్ని పెంపొందించేలా చొరవ చూపాలని అన్నారు. ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, జిల్లా పంచాయతీ అధికారి చక్రవర్తి తరుణ్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న అధికారికి ఘనంగా సన్మానించిన ఏఐటీయూసీ నాయకులు



**అక్షర విజేత రామకృష్ణాపూర్** రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక ఆర్కేఓసీ నందు గత కొంతకాలంగా ఇంజనీర్ గా విధులు నిర్వహించి బదిలీలో భాగంగా వెళ్తున్న సదానందం కి శాలువ కప్పి సన్మానించడం జరిగింది. ఏ ఐ టి యు సి పిట్ సెక్రటరీ రామకృష్ణా మాట్లాడుతూ ఇంజనీర్ ఆర్కే ఓసీ లో చేసిన సేవలకు గాను కంపెనీ గుర్తించి తనకి బెస్ట్ ఇంజనీర్ అవార్డ్ ఇవ్వడం జరిగిందని కొనియాడారు అలాగే ఇంజనీర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంజనీర్ మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు అలాగే కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి పిట్ సెక్రటరీ రామకృష్ణా, అసిస్టంట్ పిట్ సెక్రటరీ రాజ్ కుమార్, యూనియన్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, సదానందం, గోవర్ధన్ రెడ్డి, బాల్ రెడ్డి, సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ నాయకులు పాల్గొన్నారు

# ప్రక్షాళన దిశగా నిజామాబాద్ మున్సిపల్ కార్యాలయం

## -మున్సిపల్ ఉద్యోగుల్లో అవినీతి ఆరోపణలు వస్తే సహించేది లేదు

## - కమిషనర్ మంద మకరంద్



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** ఇటీవల కాలంలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో వివిధ విభాగాల అధికారుల విధుల మీద అనేక ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో బుధవారం పారిశుధ్య, ఆరోగ్య విభాగంలో పని చేయుచున్న శానిటరీ ఇన్స్పెక్టర్స్, సర్కిల్ సూపర్వైజరీ ఆఫీసర్లను ప్రస్తుతం వారు పనిచేయుచున్న సర్కిల్ నుండి ఇతర సర్కిల్స్ కి బదిలీలు చేస్తూ కమిషనర్ మంద మకరంద ఆదేశాలు జారీ చేశారు. దశల వారీగా అన్ని విభాగాలలో ప్రక్షాళన చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పన్నులు, రెవెన్యూ విభాగంలో నూతనంగా చేరిన సిబ్బంది ప్రస్తుతం ఉన్న సిబ్బందితో ప్రక్షాళన చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. వారికి తగిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, వారి పనితీరు మీద నిరంతర పర్యవేక్షణ చేయబడుతుందన్నారు. అన్ని విభాగాలలో పని చేయుచున్న అధికారులు, సిబ్బంది ఎలాంటి జాప్యానికి, అవినీతి ఆరోపణలకు, పక్షపాతానికి తావులేకుండా విధులు నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అవినీతికి పాల్పడినట్లయితై తగిన విచారణ చేసి చట్టరీత్యా తగిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.




# దివ్యాంగ ఆశ్రమానికి 10000 ఆర్థిక సహాయం



**అక్షర విజేత, గోపాలపురం** దేవరపల్లి మండలం గొల్లగుడెం వద్దగల లగడపాటి రామ లక్ష్మమ్మ రామా నాయుడు దివ్యంగుల & వృద్ధుల ఆశ్రమం నకు కొయ్యలగూడెం వారు బట్టు శ్రీనివాసరావు మాస్టారు స్వర్ణలత దంపతుల కుమారుడు బట్టు సుశాంత్ శ్రీ చంద్ర చెన్నై ఐఐటి లో చదువు కుంటూ క్యాంపస్ ఇంటర్వ్యూలో ఉన్నతమైన ఉద్యోగము వచ్చినందుకు ఆశ్రమానికి రూ. 10000 విరాళంగా ఆశ్రమ ఫౌండర్ & ఛైర్మన్ కాగిత భాస్కరరావు కు అందచేశారు .

ఈ కార్యక్రమంలో గోపాలపురం హై స్కూల్ ఇంగ్లీషు మాస్టర్ శ్రీనివాసరావు ఉన్నారు సందర్భంగా ఫౌండర్ కాగిత భాస్కరరావు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని శాంతి మున్నూరు కాపు సంఘంలో మాజీ జుక్కల్ శాసనసభ్యులు మాజీ అసెంబ్లీ ప్యానల్ స్పీకర్ హన్మంత్ షిండే జన్మదిన వేడుకలు భారత రాష్ట్ర సమితి నాయకులు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధుల కార్యకర్తల మధ్య టపాకాయలు పేల్చి శాలువా పూలమాలలతో సన్మానించి కేక్ కట్ చేసిన అనంతరం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు వచ్చిన కార్యకర్తలకు భోజన సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నల్చర్ బాలాజీ,మాజీ ఎంపీపీ అశోక్ పటేల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్రావు దేశాయ్, నాల్చారు శ్రీనివాస్, డాక్టర్ రాజు,బొమ్మల్ లక్ష్మణ్, చేతన్, లంకల పవన్ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పుల్కల్ బీఆర్ఎస్ నాయకులు



అక్షర విజేత నిజాంసాగర్ కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం బుధవారం నాడు పుల్కల్ గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. పుల్కల్ గ్రామానికి చేదిన బీఆర్ఎస్ నాయకులు పురుషోత్తం పటేల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారితో పాటు గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో వీరంతా కాంగ్రెస్ పార్టీకి చెందినవారని.

కొన్ని కారణాల వల్ల బీఆర్ఎస్ పార్టీలో చేరినప్పటికి అతి తక్కువ సమయంలోనే తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభ పరిణామం అని అన్నారు ఇదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు అందరం కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని అన్నారు

## మణికొండ మున్సిపాలిటీలోని జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు







అక్షర విజేత రాజేంద్రనగర్ మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాల జోరు గా వెలుస్తున్నాయి అల్కాపురి రోడ్ నెంబర్ 19లో అనుమతులకు విరుద్ధంగా ఆకాశాన్ని తాకేలా బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నాయి దీనిపై అధికారులకు పలు ఫిర్యాదులు అందిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి 100.. 200 గజాల్లో మూడు నుండి ఐదు అంతస్తుల భవనం ఎలాంటి షెడ్ బ్యాగ్ లేకుండా నిర్మిస్తున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు మున్సిపల్ నిబంధనలు అతిక్రమిస్తూ భారీ బహుళ అంతస్తుల భవన అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అక్కడి ప్రజలు అంటున్నారు వీటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## నర్సంపేట నియోజకవర్గ బీజేవైఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ అభియాన్ ర్యాలీ

### భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి




అక్షర విజేత నర్సంపేట/ రాష్ట్ర,జిల్లా బీజేవైఎం ఆదేశాలనుసారం హర్ ఘర్ తిరంగ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నర్సంపేట నియోజకవర్గ బీజేవైఎం ఆధ్వర్యంలో తిరంగ యాత్ర అంబేద్కర్ సెంటర్ నుండి వరంగల్ రోడ్ చౌరస్తా వరకు 75 అడుగుల పొడవుతో వున్నా జాతీయ జెండా తో దాదాపు 300 మంది యువతతో తిరంగ యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రొఫెసర్ సీతారాం నాయక్, వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు డా"" గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, కంటేస్టేడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహ రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్,మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి %హా% మోర్చ జిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్న

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో పోరాడి అమరులైన త్యాగాలను గుర్తు చేస్తూ దేశాన్ని ఏకం చేయడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని దేశం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని, మన ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క దృక్పథాన్ని సాకారం చేసే దిశగా దేశాన్ని నడిపిస్తున్నారని ప్రతీ ఒక్కరిలో జాతీయ భావం పెంపొందించేందుకు బీజేపీ కృషి చేస్తోందన్నారు. ప్రతీ ఒక్కరు ఆగస్టు 15న తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ మండల అధ్యక్షులు, నర్సంపేట పట్టణ కౌన్సిలర్స్,జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు,వివిధ మోర్చల నాయకులు బీజేవైఎం కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## కస్తూర్బా గాంధీ పాఠశాలలో పంపు సెట్ ను ప్రారంభించిన పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి



అక్షర విజేత నర్సంపేట/ నెక్కొండ మండలం పెద్ద కార్పోల్ గ్రామంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో గత కొన్ని రోజులుగా పంప్ సెట్ పనిచేయక విద్యార్థులు ఇబ్బందుపడుతున్న తరుణంలో ఈ విషయాన్ని గ్రామస్తులు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఎమ్మెల్యే వారి సిడిఎఫ్ నిధుల నుండి రెండు కొత్త పంప్ సెట్ ను మంజూరు ఇప్పించగా గ్రామ మాజీ ఎంపీటీసీ కర్ర సుకన్య చెన్నారెడ్డి కొత్త పంప్ సెట్ ను ఏర్పాటు చేసినారు ఈ పంప్ సెట్ ను పాఠశాల ప్రిన్సిపాల్ రజిత తో కలిసి పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ప్రారంభించినారు. అనంతరం పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు వారు చెప్పిన సమస్యలను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్ నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ కుసుమ చెన్నకేశవులు కెవి సుబ్బారెడ్డి మాజీ వార్డ్ మెంబర్ పోలిశెట్టి భాను ప్రకాష్ కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు మాదాడు శ్రీనివాస్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బాదావత్ భీమన్న మాజీ ఎంపీటీసీ కర్ర సుకన్య చెన్నారెడ్డి పడాల రవి బొడ్డుపల్లి యాదగిరి రాజేందర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన డిసిసి అధికార ప్రతినిధి



అక్షర విజేత నర్సంపేట/ ఖానాపురం మండల అశోక్ నగర్ గ్రామంలోముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఉన్నటువంటి మొత్తం 11మంది లబ్ధిదారులకు 5,55,500 రూపాయలు చెక్కులును పంపిణీ చేయడం జరిగింది. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశల మేరకు నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్దీ శ్రీనివాస్ గౌడ్ సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత్ ఏఎంసి డైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి ఎస్ సీ సెల్ గ్రామ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేష్ అయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న గ్రామపార్టీ ఉప అధ్యక్షులు ముసుకు మోహన్ మాజి వార్డ్ మెంబర్ పొనుగోటి ప్రవీణ కర్ల రాజేందర్ బుర్ర మురళి ఓడపెల్లి రాజు బొంపెల్లి అనిల్ ఈసం నరసయ్య కొట్టెం నరసయ్య పెండ్లి రాజు కదురు సమ్మయ్య కార్దురి రాజు వర్ధయ్య గుగులోతు జగన్ మండల నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న సమాజ సేవకులు





అక్షర విజేత, మోర్తాడ్ : ఆర్మూర్ పట్టణానికి చెందిన సమాజ సేవకులు శ్రీమాన్ కొట్టురుఅశోక్ 23వేల, మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నారు. గత ఏడాది వినాయక చవితిని పురస్కరించుకుని 26వేల మట్టి గణపతులను ప్రతి ఇంటిలో పూజించేవారికి అందజేశారు. ఈ సంవత్సరం కూడా వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను వినాయక చవితిని పురస్కరించుకొని పూజలు నిర్వహించుకోవాలన్నారు. మట్టి గణపతులను ఇంట్లో పెట్టుకుని పూజించేవారు, మట్టి గణపతులను ఇంటిలో గల తులసిలో నిమగ్నం చేయడం ద్వారా శుభం లాభం జరుగుతుందని సమాజ సేవకులు శ్రీమాన్ కొట్టురు అశోక్ తెలిపారు. రసాయనిక ఎరువుల తో తయారుచేసిన గణపతులను ఏర్పాటు చేయడం వల్ల, చెరువులలో గాని, వాగులలో గణపతులను నిమగ్నం చేయడం ద్వారా నీరు కలిసితమవుతుందని, దీంతో ప్రజలు రోగాలకు గురవుతారని ఆయన పేర్కొన్నారు. మట్టి గణపతులతో పూజించేవారు ఈ క్రింది సెల్ నెంబర్ కు 9440038389, కు ఫోన్ చేస్తే పూర్తి సమాచారం అందిస్తామని, అంతేకాకుండా ఫోన్ చేసిన ప్రతి ఒక్కరికి మట్టి గణపతులను అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈనెల 25 వరకు మట్టి గణపతులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

# దళిత మహిళా రైతు పేరు మీద దగా చేసిన నల్లబెల్లి పిఎసిఎస్ చైర్మన్,సి ఈ ఓ



**అక్షర విజేత నర్సంపేట,/** నల్లబెల్లి ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రైతాంగం కోసం, రైతు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించింది వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చెప్పుకోలేని విధంగా అక్రమాలు జరిగాయి అక్రమాలే అంతు పట్టడం లేదు ఒక్కొక్కటి బయటికి వస్తున్న పచ్చి నిజాలు ఆధార్ నంబర్ తో అప్పులేకున్నా అప్పు ఉన్నట్లు సృష్టించడ గత నాలుగు సంవత్సరాల క్రితం చనిపోయిన రైతు పేరు మీద పిఎస్సిఎస్ లో అప్పు తీసుకోవడం,చనిపోయిన వ్యక్తి కుమారునిచే అప్పు సృష్టించడం ఒక్కింత అప్పు ఉంటే రెండింతలు చేయడం నల్లబెల్లి మండలంలోని గు0డ్లపాడు గ్రామానికి చెందిన దళిత మహిళా రైతు తాటికాయల సరోజన భర్త సూరయ్య పేరు మీద 92180రూపాయలు అప్పు తీసుకున్నట్లు నివేదిక పంపినారు వాస్తవంగా ఆమెకు యూనియన్ బ్యాంకు లో అప్పు ఉంది సహకార సంఘంలో ఎలాంటి అప్పు లేదు మహిళా రైతు కన్నీటి పర్యంతరం చెందారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చెట్టిపల్లి మురళీధర్ రాజకీయాల గురించి మాట్లాడడం సిగ్గుచేటు,రాజకీయ కోసం రైతులను రెచ్చగొట్టుతున్నట్లు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు చెట్టుపల్లి మురళి ఈ మహిళ రైతు ఎవరో తెలుసుకో, రైతులపై నీకు చెప్పలేంత ప్రేమ ఉంది కాదా రాజకీయ విలువ గురించి మాట్లాడుకుందాం, బహిరంగ చర్చకు సిద్ధమా?

# నార్సింగి లో దారుణం బార్బర్ గొంతు కోసి హత్య...




**అక్షర విజేత రాజేంద్రనగర్** నార్సింగీ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ దారుణం చోటు చేసుకుంది. రాజు అనే బార్బర్ ను అతి కిరాతకంగా గొంతు కోసి హత్య చేశారు. దీంతో 100 ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు స్థానికులు.

అనంతరం హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న కాప్స్...దర్యాప్తు చేపట్టారు. ఇంతలోనే నిందితుడు లొంగిపోయాడు. ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. డిసెంబర్ 31 వ తేదీ వేసిన ముగ్గు తో రాజు, ప్రవీణ్ మధ్య గొడవ జరిగింది. రాజు కు ప్రవీణ్ కు అప్పటి నుండి కొనసాగుతున్నాయి విభేదాలు. గత ఆరు నెలల క్రితం ప్రవీణ్ తో పాటు అతని తల్లి పై నార్సింగీ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు రాజు. అదే మనస్సులో ఉంచుకొని సెలూన్ లో ఉన్న రాజును కత్తితో గొంతు కోసి హత్య చేశాడు ప్రవీణ్. హత్య చేసిన కత్తి తో ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో పోలీస్ స్టేషన్ కు వెళ్ళి లొంగిపోయాడు ప్రవీణ్... ఇక ప్రవీణ్ ఇచ్చిన సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు నార్సింగి పోలీసులు.

# జాతీయ, ప్రాంతీయ పార్టీలు స్పందించకపోవడం దారుణం - అర్బన్ ఎమ్మెల్యే



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** బంగ్లాదేశ్ లోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా హిందువుల పైన అనేక దాడులు జరుగుతున్నా భారతదేశంలో సెక్యూలర్ అని చెప్పుకునే జాతీయ, ప్రాంతీయ పార్టీలు స్పందించకపోవడం దురదుష్టకరమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆవేదన వ్యక్తం చేసారు. కేవలం హిందువులను ఓటు బ్యాంకుగా వాడుకునే మమతా బెనర్జీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్వార్ధ రాజకీయాల కోసం బంగ్లాదేశ్ అక్రమ చొరబాట్లకు కారకులై దేశ విచ్చిన్నన్ని కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు సిఎఎ, ఎన్.ఆర్.సి కి వ్యతిరేకమని, 370 ఆర్టికల్ మళ్లీ అమలు చేస్తాం అనడం చూస్తే దేశం మీద కాంగ్రెసోళ్ళకీ ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని అన్నారు. జమైతే ఇస్లామిక్ ఓ నిషేధిత సంస్థ అని వికారాబాద్ లో జరిగిన కార్యకలాపాలకు దాదాపు మూడు కోట్లు ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించారు. చైనా, పాకిస్తాన్ కి తొత్తులుగా మారి భారతదేశాన్ని విచ్చిన్నం చేస్తాం అంటే ఊరుకోమని ఆయన హెచ్చరించారు. హిందువుల పైన, హిందూ దేవాలయాల పైన జరుగుతున్నా దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హిందువులు అంత ఏకం కాకపోతే, హిందువులలో చైతన్యం రాకపోతే భారతదేశం కూడా మరో బంగ్లాదేశ్ గా మారుతుందని పేర్కొన్నారు. బాంగ్లాదేశ్ లో హిందూ ఆడబిడ్డలపైన, హిందూ దేవాలయాలపైన జరుగుతున్నా మారనకాండకు నిరసనగా ఇందూర్ ఐక్యవేదిక బంద్ పిలుపు మేరకు నగరంలో శాంతియుతంగా విద్యసంస్థలు, వార్తక, వ్యాపార సంఘాల వారు అందరు స్వచ్ఛందంగా బంద్ కు సహకరించడం జరిగిందని అందరికి ప్రతేక ధన్యవాదములు తెలిపారు. పోలీసులు ఉదయం నుండి శాంతియుతంగా జరుగుతున్నా బంద్ వాతావరనాన్ని అక్రమ అరెస్ట్ లతో కార్యకర్తలను ఇబ్బంది పెట్టడంపై మండిపడ్డారు. అరెస్ట్ చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలనీ ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వివిధ హిందూ సంఘ్ పెద్దలు, నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందూర్ బంద్ విజయవంతం

**-మూతపడ్డ వ్యాపార, వాణిజ్య సముదాయలు**

**-డిపోలకే పరిమితమైన ఆర్టిసి బస్సులు**

**-భారిగా పోలీసుల మోహరింపు**





**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** బంగ్లాదేశ్ లో హిందూవులు, హిందూ దేవాలయాలపై దాడులను నిరసిస్తూ బుధవారం హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంద్ కు పిలుపు నివ్వగా బంద్ విజయవంతమైంది. ఉదయం నుంచి వ్యాపార, వాణిజ్య సముదాయలు స్వచ్చందంగా మూసివేసారు. ఆర్టిసి బస్సులు డిపోలకే పరిమితమవ్వగా మధ్యాహ్నం నుంచి బస్సులు యాధావిదిగా తిరిగాయి. పెట్రోల్ బంక్ లు మోసి వేసారు. బంద్ నేపథ్యంలో సినిమా హాళ్లు ఉదయం ఆట ను రద్దు చేసుకున్నాయి. విద్యా సంస్థలను ముసివేసారు. బిజేపి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఇతర నాయకులు బంద్ లో పాల్గొనడమే కాకుండా తేరిచిన దుకాణాలను ముసివేయించారు. నగరంలోని రైల్వే స్టేషన్ వద్ద పోలీసులకు బిజేపి నాయకులకు మధ్య స్వల్ప ఉద్రిక్తత చూటుచేసుకుంది. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ వచ్చి పోలీసులకు నచ్చ జేప్పడంతో ఉద్రిక్తత సద్దుమనిగింది. నగరంలోని గాంధీ చౌక్ నుంచి రైల్వే స్టేషన్ వరకు హిందూ ఐక్యవేదిక, బిజేపి నాయకులు ర్యాలీని నిర్వహించారు.

# నిజామాబాద్ జిల్లాకు "స్త్రీనిధి" అవార్డ్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో స్త్రీనిధి 11వ సర్వసభ్య సమావేశం గ్రామీణ పంచాయతీ రాజ్, గ్రామీణఅభివృద్ధి ఆధ్వర్యంలో బుధవారం జరగగా ఆటవి శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా నిజామాబాద్ జిల్లాలో స్త్రీనిధి గత కొన్ని సంవత్సరాల నుండి రాష్ట్రములోనే ప్రథమ స్థానం సాధిస్తు నందున నిజామాబాదు జిల్లా డిఆర్డిఓ డి.సాయ గౌడ్ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ లోకేష్, సెర్ప్ సీఈఓ దివ్యదేవా రాజన్, జెడ్ఎం అనంత కిషోర్, జెడ్ఎం రవికుమార్, ఆర్ఎం రాందాస్, జిల్లా సమాఖ్య ఈసి సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్రములోనే స్త్రీనిధి అన్ని కార్యక్రమలలో మొదటి స్థానం సాధించిన కమ్మర్ పల్లి మండల సమాఖ్యకు సైతం మంత్రివర్యుల చేతుల మీదుగా అవార్డ్ ను కమ్మర్ పల్లి ఏపీఎం గంగారెడ్డి, సమాఖ్య అధ్యక్షులకు అందించారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధి :** గూడూరు మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు .కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సీజనల్ వ్యాధులు ఫీవర్ సర్వేల పై తీసుకుంటున్న చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు.సీజనల్ వ్యాధులు, మలేరియా, డెంగ్యూ , తదితర వైరల్ ఫీవర్స్ ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయిలో ఏ ఎన్ ఏం, ఆశ వర్కర్లు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజల ఆరోగ్య వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు.నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలు అందించాలని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆస్పత్రిలోని సిబ్బంది వివరాలు, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్, వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి ప్రాంగణంలో ల్యాబ్, మెడిసిన్ స్టాక్ వివరాలను తనిఖీ చేశారు.ఆయన వెంట హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ వీరన్న, డాక్టర్ వెంకటరమణ, వైద్య సిబ్బంది ఉన్నారు.

# పంద్రాగస్టు వేడుకకు ముస్తాబైన పోలీస్ పరేడ్ గ్రౌండ్






అక్షర విజేత, నిజామాబాద్ సిటి : జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్నస్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి, గురువారం ఉదయం 10.00 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. పంద్రాగస్టు వేడుకకు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఇదివరకే నిర్వహించిన సమీక్షలో అధికారులకు బాధ్యతలు పురమాయించారు. వేదిక, ఎగ్జిబిషన్ స్టాల్స్, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర ఏర్పాట్ల గురించి పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో ఐడీఓసీ లో సమావేశం నిర్వహించి కీలక సూచనలు చేశారు. ఈ మేరకు సంభందిత అధికారులు పోలీస్ పరేడ్ మైదానంలో విస్తృత ఏర్పాట్లు చేశారు.

## ఎం కె ఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్ సి సి విద్యార్థులు ర్యాలీ




అక్షరవిజేత,దేవరకొండ : స్థానిక ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండలో ఎన్ సి సి విభాగం ఆధ్వర్యంలో రంగ్ తిరంగ్ కార్యక్రమంలో భాగంగా టి డబ్ల్యూ ఆర్ డి సి దేవరకొండ ఎన్ సి సి విభాగంతో కలిసి సంయుక్తంగా కళాశాల నుండి దేవరకొండ బస్టాండ్ వరకుఎన్ సి సి క్యాడేట్స్ తో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవికుమార్ టి డబ్ల్యూ ఆర్ డి సి ప్రిన్సిపాల్ ఏ. శ్యామల తో పాటు ఎన్ సి సి కోఆర్డినేటర్ జి. కోటయ్య, జి లింగారెడ్డి, సిహెచ్ లింగమయ్య, యాదయ్య, వెంకటేష్ ,సురేష్ తదితర అధ్యాపకులతో పాటు ఎన్ సి సి క్యాడేట్స్ స్లోగన్స్ నినాదాలతో ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# దేశాన్ని తాకట్టు పెడుతున్న బిజెపి ప్రభుత్వం

- స్వతంత్ర ఫలాలు అందరికీ అందలేదు... - మతోన్మాదం పై పోరాడాలి..

- జన జాగరణ సభలో కేరాజయ్య పిలుపు...



అక్షర విజేత పటాన్ చెరువు : అఖిలభారత పిలుపుమేరకు బీరంగూడ టెంపుల్ కమాన్ వద్ద జన జాగరణ సభ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .

ఈ సభ కు హాజరైన సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పి పాండురంగారెడ్డి లు మాట్లాడుతూ స్వతంత్ర ఫలాలు దేశంలో ఉన్న ప్రజలందరికీ అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, 76 ఏండ్ల స్వతంత్ర భారతంలో పేదల సంఖ్య గనియన్గా పెరిగిందని అన్నారు. పేదలు మరింత పేదలుగా మారారని, ధనవంతులు శతకోటీశ్వర్లు అయ్యారని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత కుబేరులలో భారతీయులు ఎదిగినప్పటికీ, పేదరికం కూడా అదే స్థాయిలో ఉందని అన్నారు, అందరికీ తిండి, బట్ట సౌకర్యాలు, ఉపాధి లేవని అన్నారు, విద్యా, వైద్యము అందరికీ అందలేదని అన్నారు. దేశా ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుందని, నిరుద్యోగం విపరీతంగా పెరుగుతుందని ఆయన అన్నారు. ప్రైవేటు కరణ విధానాల వల్ల ప్రభుత్వ రంగం మొత్తం నిర్వీర్యమైతుందని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానం అత్యంత వేగంగా అమలు చేస్తుందని అన్నారు, ధరలు విపరీతంగా పరిగయని అన్నారు, దేశంలో అవినీతి విపరీతంగా పెరుగుతుందని అన్నారు. విధానాలను తీవ్రతలు చేసిందని ఆయన అన్నారు, మోడీ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత దేశంలో మైనార్టీలపై దాడులు విపరీతంగా పెరిగాయని అన్నారు, పాఠ్యాంశాలను పూర్తిగా మారుస్తున్నారని అన్నారు ప్రజలను మత సెంటి మీద చీల్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో మొత్తం మాదాన్ని ఓడిస్తేనే దేశానికి భవిష్యత్తు అని అన్నారు కార్మిక లేబర్ కోర్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు రైతులకు గిట్టుబాటు కావాలని అన్నారు నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జార్జ్, నాగేశ్వరరావు, పెంటయ్య, బంగారరాజు, శ్రీనివాస్, బి వి ఆర్ కె రాజు, రామకృష్ణ, మూర్తి ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జెడబ్ల్యూ హెచ్ఆర్ సి సేవలు అభినందనీయం

- రిటైర్డ్ హైకోర్టు జస్టిస్ బెజ్జారం చంద్రకుమార్.



అక్షర విజేత, శంకర్ పల్లి : సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చేస్తున్న సామాజిక సేవ, న్యాయ సేవా కార్యక్రమాలు చాలా అభినందనీయమని తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ బెజ్జారం చంద్రకుమార్ పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ అబిడ్స్ లోని హెూటల్ రీగల్ లో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సిటీ చైర్మన్ మారుపాక సతీష్ కుమార్ సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ బెజ్జారం చంద్రకుమార్, ప్రముఖ సైకాలజిస్ట్ హిప్నో థెరపిస్ట్ డా. పద్మ కమలాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణ కోసం ఎస్ జెడబ్ల్యూ హెచ్. ఆర్ సి ప్రతినిధులు ఎంతగానో కృషి చేస్తున్నారని అభినందించారు. కొప్పుల విజయ్ కుమార్ అడుగుజాడల్లో కొన్ని వేల మంది ఎన్నో ప్రాంతాల్లో మంచి సేవా కార్యక్రమాలు చేయడం, ప్రతి ఒక్కరూ సమాజానికి మంచి చేయాలని ముందుకు రావడం గొప్ప విషయం అన్నారు. అందరూ కలిసి కట్టుగా పని చేయాలన్నారు. స్వాతంత్ర్యం అంటే ప్రతి ఒక్కరూ ఎటువంటి పక్ష పాతం లేకుండా స్వేచ్ఛగా జీవించడం, ఇతరులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా జీవించడం ముఖ్యం అన్నారు. డా. హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ విజయ్ కుమార్ లో నే విజయం ఉందన్నారు. కొప్పుల విజయ్ కుమార్, అన్ని జిల్లాల హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు ఇంతవరకు ఎక్కడా లేని విధంగా ఇంతటి విశేష జన వాహిని మధ్య రాజ్యాంగం బద్దమైన లీగల్ సమావేశాలు ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. గృహ నిర్బంధం, వేధింపులు, బాలకార్మికుల నివారణకు కృషి చేయడం, ప్రభుత్వ ఆస్తులను కాపాడడం, అంటరానితనం నిషేదించడం, మహిళలు, చిన్నపిల్లలు అక్రమ రవాణాను అరికట్టడం, భ్రూణ హత్యలు జరగకుండా చూడడం ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు కొప్పుల విజయ్ కుమార్ సలహాలు, సూచనలతో అలాగే నేషనల్ జనరల్ సెక్రటరీ మామిడాల మనోహర్, నేషనల్ బోర్డు కమిటీ మెంబెర్ డా. మార్గం విజయ్ పటేల్, సౌత్ ఇండియా చైర్మన్ డా. జి. హన్మ గౌడ్, తెలంగాణా రాష్ట్ర చైర్మన్ డా. నోముల సంపత్ గౌడ్ లు ఎంతోమంది భాదితులకు న్యాయ సహాయం అందించి ఆదర్శంగా నిలబడడం జరిగిందన్నారు. అనంతరం డా. కొప్పుల విజయ్ కుమార్ మాట్లాడుతూ అన్నీ రాష్ట్రాల్లో సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సేవలను విస్తరింప చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు మనమందరం కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ రాజ్యాంగ ఫలాలు దక్కాలన్నారు. మన హక్కులను మనము అడిగే ముందు మన భాద్యతలు కూడా తెలుసుకోవాలని సూచించారు. ఎక్కడైనా, ఎవరైనా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడితే చట్టభద్ధంగా మేము కేసులను జాతీయ మానవ హక్కుల కమీషన్ లో దాఖలు చేస్తామని తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలను అందించిన వారిని ప్రోత్సాహస్తూ వారికి నేషనల్ అచీవర్స్ అవార్డులను ప్రధానం చేశారు. శంకర్‌పల్లి మున్సిపాల్టీ నుండి గండేటి రాజేష్ గౌడ్ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి. నవీన్ కుమార్, సెక్రటరీ బి. దత్తద్రి గౌడ్, రాష్ట్ర డైరెక్టర్ బి. సుధాకర్, తెలంగాణా రాష్ట్ర మహిళా విభాగం చైర్మన్ పి. రాజేశ్వరి, ప్రెసిడెంట్ నవ్య శ్రీ, రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ కె. మధుకర్, ఆర్ టి. ఐ సెల్ చైర్మన్ నారాయణ, ఫ్యామిలీ డిస్ప్యూట్ మరియు ప్రీవెన్షన్ సెల్ చైర్మన్ ఎం. రాజా గౌడ్, కర్నూల్ జిల్లా మహిళా విభాగం చైర్మన్. డా. అంబడీపూడి మారుతి, మాక్బుల్ జాన్ , భవాని, సతీష్, హైదరాబాద్ సిటీ జాయింట్ సెక్రటరీ వి.గౌతమ్ రెడ్డి, హైదరాబాద్ ప్రెసిడెంట్ ఎం. డి. బసీరుద్దిన, శేరిలింగంపల్లి నియోజకవర్గం ట్రెజరర్ ఎం.డి. గౌస్ ఉద్దీన్, చేవెళ్ల నియోజకవర్గం చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ చైర్మన్ ఆనందం, జనరల్ సెక్రెటరీ సునీల్ కుమార్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గం చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ చైర్మన్ కృష్ణ, శేరిలింగంపల్లి నియోజకవర్గం జాయింట్ డైరెక్టర్ ప్రతీక్ పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియా హాస్పిటల్ లో ఘనంగా లక్ష్మీ గణపతి ఆలయ ఏడవ వార్షికోత్సవ వేడుకలు



అక్షర విజేత రామకృష్ణాపూర్ : వందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ లోని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో కొలువైన ఉన్న లక్ష్మి గణపతి ఆలయం 7వ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ సభ్యులు ఏరియా హాస్పిటల్ సిబ్బంది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందమరి ఏరియా జిఎం దేవేందర్ ఏరియా హాస్పిటల్ ఇంచార్జి డివైసిఎంఒ ప్రసన్న కుమార్ హాజరయ్యారు. జిఎంని శాలువాతో సన్మానించారు. అనంతరం జిఎం మాట్లాడుతూ
ఏరియా హాస్పిటల్ అభివృద్ధికి తోడ్పడుతానని స్పెషలిస్ట్ డాక్టర్లను అందుబాటులోకి తీసుకువచ్చి కార్మికులకు.కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించటంలో తన వంతు కృషి చేస్తానని ఆయన మాట్లాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు...
ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ నాగేంద్ర బట్టు, ఏఐటియుసి జనరల్ సెక్రటరీ అక్బర్ అలీ, ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య, డాక్టర్లు శ్రీకాంత్ ఫార్మసిస్టు శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు హాస్పటల్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డాక్టర్లు అప్రమత్తత పాటించి సీజనల్ వ్యాధులు రాకుండా చూసుకోవాలి

-ఇంటి ఇంటి సర్వే నిర్వహించి కేసులు గుర్తించాలి.
-ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శశాంక.





అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, మలేరియా,డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా ఇంటి ఇంటి సర్వే నిర్వహించి కేసులు గుర్తించాలని జిల్లా కలెక్టర్ శశాంక వైద్య అధికారులను ఆదేశించారు.బుధవారం శివరాంపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను జిల్లా కలెక్టర్ శశాంక ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా ఇంటి ఇంటి సర్వే నిర్వహించి కేసులు గుర్తించాలని,డాక్టర్లు అప్రమత్తత పాటించి సీజనల్ వ్యాధులు సోకాకుండ తీసుకోవలసిన జాగ్రత్తల పై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య అధికారులను ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులతో ముచ్చటించారు. వారికి అందుతున్న వైద్యము,మందుల గురించి అడిగి తెలుసుకున్నారు.ల్యాబ్ రూమును, ఫార్మసీ స్టోరును,డాక్టర్ల గదితోపాటు రోగులకు పరీక్షలు చేసే గదిని పరిశీలించారు.కేంద్రమునకు ఏఏ కాలనీల నుండి వైద్యం కొరకు వస్తారని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వచ్చిన వారికి సరైన వైద్యం అందించాలని డాక్టర్లకు, సిబ్బందికి సూచించారు.ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత డాక్టర్లకు, సిబ్బందికి సూచించారు.టెస్టులు నిర్వహించి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ తనిఖీలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర రావు,తహాశీల్దార్ రాములు,డాక్టర్లు,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 5 మందికి 6.000/-వేల రూపాయలు జరిమానా

అక్షర విజేత సిద్దిపేట : సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 05, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా బుధవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 05 మందికి ? 6,000/-వేల రూపాయల జరిమాన విధించారు.
ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# రిఫ్రెష్ శిక్షణ కార్యక్రమం ముగింపు



అక్షర విజేత, గోపాలపురం, గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు రి ఫ్రెస్ శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది.
జి పి డి పి గురించి ఎంపీడీవో పి ప్రభాకర్ రావు వివరించారు. అందరు సర్పంచ్ లకు శిక్షణ సర్టిఫికెట్ అన్ లైన్ ద్వారా డౌన్లోడ్ చేసి సర్పంచ్ ల అందరికీ అందజేశారు. అనంతరం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా స్కూల్ విద్యార్థులతో ఎంపీపీ కార్యాలయం నుండి గోపాలపురం రోడ్ వరకు ర్యాలీ నిర్వహించి మానవ హారం చేశారు. సందర్భంగా ప్రతి పౌరుడు దేశభక్తి కలిగి ఉండాలని అన్నారు. మహనీయులు ప్రాణ త్యాగాలు ద్వారానే స్వతంత్రం లభించిందని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో. దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, ఎంపీడీవో పి. ప్రభాకర్ రావు, మండల విద్యాశాఖ అధికారులు యం తిరుమలదాస్, ఆర్ ఎస్ వి.వి అప్పారావు తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది. జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బి శ్రీలక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఫిజికల్ డైరెక్టర్ ఓ నాగరాజు, లక్ష్మణ్, , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో జూనియర్ డాక్టర్ల సమ్మె




అక్షర విజేత సిద్దిపేట సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల ఎదుట తెలంగాణ జూనియర్ డాక్టర్ల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఉదయం నుంచి ఓపి సేవలు బంద్ చేసి జూనియర్ డాక్టర్లు ఒకేరోజు సమ్మెలో పాల్గొన్నారు. పశ్చిమ బెంగాల్ లో వైద్యురాలిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



అక్షరవిజేత, శ్రీశైలం లోక కల్యాణం కోసం దేవస్థానం బుధవారం ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. సాక్షిగణపతిస్వామి వారికివంచామృతాలతోనూ,వలువలోదకాలతోనూ, హరిద్రోదకం, గందోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించటం జరిగింది.

# చెన్నూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో నయీమ్



అక్షర విజేత మందమర్రి : నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పోటీ చేస్తున్నానని తనని గెలిపించాలని మహమ్మద్ నయీమ్ కోరారు. మందమర్రి కి చెందిన తాను గత 15 సంవత్సరాలుగా ఎన్ ఎస్ యు ఐ, యువజన విభాగం లో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీకి వివిధ హెూదాలో సేవలందించానని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీ చేసిన కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ గెలుపు కోసం బలోపేతానికి కృషి చేశానని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించానని గుర్తు చేశారు. యువజన కాంగ్రెస్ను మరింత బలోపేతం చేస్తానని యువత సమస్యలపై పోరాడుతానని పేర్కొన్నారు. నియోజకవర్గ యువజన నాయకులు, కార్యకర్తలు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నాకు అండగా నిలవాలని కోరారు.

# ముస్లింల అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

– డోర్నకల్ ఎమ్మెల్యే విప్ డా.రామచంద్రనాయక్



అక్షర విజేత మరిపెడ:- ముస్లింల అభివృద్ధి,సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని డోర్నకల్ ఎమ్మెల్యే విప్ డా.రామచంద్రనాయక్ అన్నారు. బుధువారం మరిపెడ పట్టణం లోని హౌజింగ్ బోర్డు సీతారంపురం లోని మస్జిద్-ఎ-రహమానియ్యా సదర్ కమిటీ ఆధ్వర్యంలో "ఆత్మీయుల ఐక్యత సమ్మేళనం" సభ ఇండోర్ స్టేడియంలోనిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్ర నాయక్ ,ఎం బి టి రాష్ట్ర అధ్యక్షుడు అంజాతుల్లా ఖాన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలో, రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పాటుపడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయేనన్నారు.గత ప్రభుత్వం ముస్లింలను మోసం చేసిందన్నారు .హౌజింగ్ బోర్డు మజీద్ నిర్మాణం కోసం తమ దృష్టికి వచ్చిదన్నారు. పరిశీలించి నిర్మాణానికి కృషి చేస్థామన్నారు.ముస్లింల పలు సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ముస్లిం సోదరులకు అన్ని వేళల ప్రభుత్వం అండగాఉంటుందన్నారు.జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్ర రెడ్డి,రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి, ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి,మండల అధ్యక్షుడు రఘువీరా రెడ్డి,టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్, అఫ్జల్, రాంలాల్, అంబారిష,బది ఉజ్జమా,సాదిక్,సాజిద్, సర్వర్,యాకూబ్ పాషా, ముస్లిం సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.

## వ్యాధులపై విద్యార్థులకు అవగహన



అక్షర విజేత, మాక్లూర్ : వర్షాకాలంలో సోకే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కల్లెడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు ప్రకాష్ సూచించారు. బుధవారం మాక్లూర్ మండలంలోని దాస్ నగర్ సమీపంలో ఉన్న తెలంగాణ గురుకుల విద్యాలయ,కళాశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. వ్యాధులు సోకకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



అక్షర, విజేత మాక్లూర్ : ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి విడుదలైన ఆర్థిక సహాయాన్ని స్థానిక ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.బుధవారం గుత్ప,కల్లెడ, గొట్టుముక్కల, మాక్లూర్ గ్రామాలలో పర్యటించిన ఆయన స్థానిక నాయకులతో కలిసి చెక్కులను అందించారు. అనంతరం ఆర్మూర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ మాక్లూర్ మండల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిజమైన అర్హులకే ప్రభుత్వ పథకాలు అందేవిధంగా పని చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సురేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


## ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలి

### -గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు




అక్షర విజేత, గోపాలపురం : గోపాలపురంలో నియోజకవర్గ గోపాలపురంలో బుధవారం విద్యార్థులు అధికారులు ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు , ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులు విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చెత్త వేయొద్దన్న బోర్డును చెత్తతో నింపేశారు



అక్షర విజేత సిద్దిపేట ఇక్కడ చెత్త వేయరాదు అని పెట్టిన బోర్డును మొత్తం చెత్తతో నింపేశారు. సిద్దిపేట 6వ వార్డు మెడికల్ కాలేజ్ రోడ్డులో మున్సిపల్ అధికారులు చెత్త వేయరాదు అన్న బోర్డు ఏర్పాటు చేశారు. కానీ ఆ బోర్డు మొత్తం ఇప్పుడు చెత్తతో నిండిపోయింది. ఓ వైపు స్వచ్ఛదనం- పచ్చదనం అంటున్న అధికారుల పర్యవేక్షణ కరువయ్యింది. స్థానికంగా దుర్గంధం వెదజల్లుతోందని, వెంటనే నుంచి చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఈ భవన యజమాని అంటె ఎందుకు అంత ప్రేమ-వాత్సల్యం

### -పట్టించుకోని జీవీఎంసీ అధికారులు

### -జీవీఎంసీ ఆదాయానికి లక్షలలో గండి



అక్షర విజేత విశాఖ బ్యూరో:: రాష్ట్రంలో పాత ప్రభుత్వం పోయి కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడపాలని ధ్యేయంతో పనిచేస్తుందన్న సంగతి ప్రస్తుత ప్రభుత్వం చేతల ద్వారా కనిపిస్తుంది,మరి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలి అంటే ఆదాయాన్ని ఎలా సమకూర్చుకోవాల అన్న దానిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారు, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధానంగా ఆదాయం మున్సిపల్ కార్పొరేషన్ల లొ,సచివాలయాల లొ పలు రకాల సేవలు ద్వారా లభిస్తుంది,ముఖ్యంగా నూతనంగా భవన నిర్మాణాలు జరిగినప్పుడు ప్రభుత్వం అనుమతులతో నిర్మించాల్సిన అవసరం ఉంటుంది, ఇటువంటి భవనాలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్మించే విధంగా చూసుకునే బాధ్యత కార్పొరేషన్ పరిధిలో గాని, సచివాలయాల పరిధిలో గాని ఆ ప్రాంత జోన్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఉంటుంది, కంచె చేను మేస్తున్న చందంగా టౌన్ ప్లానింగ్ అధికారులు అండదండలతో గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ అంతటా కూడా అక్రమ నిర్మాణాలు శరవేగంగా నిర్మితమవుతున్నాయి, ముఖ్యంగా జోన్ 5 పరిధిలో కంచరపాలెం ఊర్వశి థియేటర్ దగ్గరలో నిబంధనలకు విరుద్ధంగా భారీ నిర్మాణం చేపడుతున్న సరే సచివాలయ సిబ్బంది గానీ, టౌన్ ప్లానింగ్ అధికారులు కానీ చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు, ఈ విధంగా వ్యవహరిస్తున్నారు అంటే వీరికి లక్షలలో ముడుపులు అంది ఉంటాయని స్థానికులు చర్చించుకుంటున్నారు, అత్యవసర సమయంలో అంబులెన్స్ గానీ, ఫైర్ ఇంజన్ గాని రావడానికి అనుకూలంగా లేని ప్రదేశాలలో నిర్మాణాలు జరుగుతున్న పోతే ప్రజల ప్రాణాలే కదా పోతాయి మాకేంటి అన్నట్లుగా టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,మరొక విషయం ఏమిటంటే ప్రధానంగా అక్రమ నిర్మాణాలు ఎక్కడ జరిగినా ముందుగా అడ్డుకునేది ఆ నిర్మాణం పరిధిలో గల సచివాలయ ప్లానింగ్ సిబ్బంది, కంచరపాలెం పరిధిలో ఊర్వశి థియేటర్ రైల్వే ట్రాక్ దగ్గరలో నిర్మాణం జరుగుతున్న భవనం విషయంలో స్థానిక ఎమ్మెల్యే అనుచర గణం ఈ భవన నిర్మాణ విషయంలో కలుగజేసుకోవద్దు అని హెచ్చరిస్తున్నట్లుగా సమాచారం మరి ఈ విషయం స్థానిక ఎమ్మెల్యే కు తెలుసా లేదా అన్న విషయం అనుమానాస్పదమైన, ఒకవేళ స్థానిక ఎమ్మెల్యే కి ఈ విషయం తెలియకపోతే సచివాలయ సిబ్బంది టౌన్ ప్లానింగ్ అధికారుల విధులకు ఆటంకం కలిగించకుండా తన అనుచర గణాన్ని కొట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది, ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ల పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై దృష్టి పెట్టి అలాగే ఇటువంటి నిర్మాణాలకు కొమ్ముకాస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులకు తగిన శాస్తి జరిగే విధంగా చర్యలు తీసుకోవడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చని స్థానికుల అభిప్రాయం.

## ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షుడిగా రంజిత్ గౌడ్

### -జనక్ ప్రసాద్ చేతుల మీదుగా నియామక పత్రం



అక్షర విజేత మందమర్రి : అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడతా.రంజిత్ గౌడు.పట్టణంలోని సీఈఆర్ క్లబ్బులో నిర్వహించిన కార్యక్రమంలో, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ సన్మాన సభలో , మందమర్రి ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షునిగా పాత బస్టాండ్ కి చెందిన వడ్లకొండ రంజిత్ గౌడ్ ని నియమిస్తూ, ఐఎన్టియుసి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రామ్ శెట్టి నరేందర్ ఉత్తర్వులు జారీచేశారు. రంజిత్ గౌడ్ కి జనక్ ప్రసాద్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. రంజిత్ గౌడ్ మాట్లాడుతూ, ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షుడిగా నాకు బాధ్యతలను అప్పగించిన జనక్ ప్రసాద్ కీ,పెద్ద పెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ ,మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ,ముఖ్యంగా మందమర్రి ఐఎన్టియూసీ నాయకులు కాంపల్లి సమ్మయ్య, దేవి భూమయ్య, పుల్లూరి లక్ష్మణ్ ,మంచిర్యాల జిల్లా ప్రెసిడెంట్ నరేందర్, సొతుకు సుదర్శన్ ,మరియు నోముల ఉపేందర్ గౌడ్ లకీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు .అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం దిశగా పాటుపడతానని, కార్మికుల సమస్యల కోసం పోరాటం చేస్తానని వారు తెలియజేశారు.

## డెంగ్యూ,మలేరియా, వి షాహారానికి సంబంధించి అత్యవసరమైన మందులను స్టాక్ ఉంచుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు.





అక్షర విజేత / పరకాల ప్రతినిధి సోమవారం పరకాల లోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసి ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు.ఆసుపత్రిలో వార్డులలో ఉన్న పేషెంట్స్ తో ముఖాముఖిగా మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసరమైన మందులను తగినన్ని అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి మలేరియా,డెంగ్యూ జ్వరాలకు సంబంధించిన కిట్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. జ్వరాలకు ఇక్కడే రాపిడ్ టెస్టులు నిర్వహించి వైద్యం చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని అన్ని రిజిస్టర్లను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. ప్లేట్లెట్ కౌంట్ ను తెలుసుకోవడానికి ఉపయోగించే యంత్రాన్ని ఏదైనా పిహెచ్సి నుంచి తెప్పించి ఇక్కడ ఏర్పాటు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డిఓ డి ఎం హెచ్ ఓ లలిత, ఆసుపత్రి సూపర్డెంట్ గౌతమ్ చౌహన్, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తున్న
# వ్యవసాయ శాఖ అధికారులు




**అక్షర విజేత, మోర్తాడ్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారంలోకి రావడం, అధికారంలోకి వచ్చిన ఆనతి కాలంలోనే ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్, ఏర్గట్ల, బాల్కొండ, కమ్మర్పల్లి, భీంగల్, పలు మండలాల వ్యవసాయ శాఖ అధికారు లైన, భీంగల్ ఏ.డి.ఏ. మల్లన్న, ఏవో లావణ్య, అబ్దుల్ మాలిక్, ఆయా మండలాల వ్యవసాయ శాఖ ఏ.వోలు, ఏఈఓ లు, చిత్తశుద్ధితో రుణమాఫీ పట్ల విధులు నిర్వహించడం గమనర్హం. సీ.ఎం .రేవంత్ రెడ్డి ఏకకాలంలో రెండు లక్షల రైతులకు రుణమాఫీ చేసి, మొదటి విడతగా ఒక లక్ష, రెండో విడతగా 1,50,000, ఆగస్టు 15వ రెండు లక్షల రుణమాఫీని చేయడం జరుగుతుంది. నియోజకవర్గంలోని వ్యవసాయ శాఖ అధికారులు రుణమాఫీ పట్ల మొదటి విడత లక్ష రూపాయలు అందించేయడమే కాకుండా, ఎంతమంది రైతులు లబ్ధి పొందారు, రెండవ విడత రైతులకు 1,50,000 చేయడం పట్ల, వ్యవసాయ శాఖ అధికారులు ఎంతమంది రైతులకురుణమాఫీ అందడం జరిగింది, వివరాలను సేకరిస్తూ చిత్తశుద్ధిగా విధులు నిర్వహిస్తున్నారు. కొన్ని అనివార్య కారణాలవల్ల, రేషన్ కార్డు లేకపోవడమా, లేదా ఒకే కుటుంబంలో ఇద్దరు లబ్ధిదారులు ఉన్నారా, అనే అనే విషయాలపై సైతం దృష్టిసారించి, రుణమాఫీ పట్ల అందని రైతులకు అనుమానాలు ఉన్న నేపథ్యంలో, రుణమాఫీ ఎందుకు తమకు కాలేదని రైతులు వ్యవసాయ శాఖ విన్నవిస్తున్నారు. రుణమాఫీ కానీ రైతులకు రైతులు విన్నవించే రుణమాఫీ పట్ల, ప్రభుత్వ నిబంధనల మేరకు రుణమాఫీ సక్రమంగా జరుగుతుందని, ఒకవేళ ఏమైనా లోపాలు ఉంటే వాటికి అనుమానాలు ఉన్న రైతులకు సమాధానాలు వాట్సాప్ ద్వారా ప్రతి రైతుకు వ్యవసాయ శాఖ అధికారులు జవాబు అందిస్తున్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరిగిన అనంతరం, పూర్తి స్థాయిలో ఇంటింటికి తిరిగి రుణమాఫీ ఎందుకు అందలేదు, ఏమి లోపాలు ఉన్నాయి, అనే వాటిని గుర్తించి, ప్రభుత్వా నిబంధన మేరకు అన్ని సక్రమంగా ఉంటే రైతు రుణమాఫీ అందించేలా ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని, అనుమానాలు ఉన్న ప్రతి రైతులకు సమాధానం చెబుతూ వెళ్తా అధికారులు రైతులు నిరాశ చెందకుండా, వివరణ ఇస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. గత 11 సంవత్సరాలుగా పాలెం గ్రామానికి చెందిన గుంట కిసాన్ అనే రైతు కు రుణమాఫీ జరగక పోవడం, ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వంలో రుణమాఫీ జరగడం పట్ల పాలెం గ్రామానికి చెందిన గుంట కిషన్ రైతు హర్షంవ్యక్తం చేశారు. రుణమాఫీ తో పాటు రైతులకు, విత్తనాలను అందించడం, ఎరువులు ,విత్తనాలు అందిస్తూ, పంటలు సాగు చేస్తున్న రైతుల పంటలను పరిశీలిస్తూ, పంటలకు సోకే తెగుళ్లపై నివారణకు సలహాలు, సూచనలు అందిస్తూ రైతుల నిరంతరం అందుబాటులో ఉంటూ కృషి చేస్తున్నారు. అంతేకాకుండా గ్రామాలలో తిరుగుతూ రుణమాఫీ వివరాలను సేకరిస్తున్నారు.

# ముంబై వాసి ముత్తెన్నకు బౌద్ధ పద్ధతిలో అంతిమ వీడ్కోలు



**అక్షర విజేత, మోర్తాడ్ :** బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ, ముంబై కో-ఆర్డినేటర్ నాగ్ సేన్ మాలజీ మంగళవారం ఉదయం 5 గంటలకు ముంబై జెజె హాస్పిటల్లో అంతిమ శ్వాసను విడిచారు. ఆయన శవాన్ని స్వగ్రామ వాసుల కోసం ఆర్మూర్ నియోజకవర్గంలోని మామిడి పల్లి గ్రామానికి బుధవారం పార్థివ దేవాన్ని తీసుకురావడం జరిగింది. మధ్యాహ్నం ఆయన పార్థివ దేహానికి పంచశీల జెండా కప్పి, క్యాండల్ వెల్గించి, అంబేద్కర్, గౌతముడి చిత్రపటాల సాక్షిగా, బుద్ద వందనం, పంచశీలలు సమర్పించారు. స్థానిక బౌద్ధ ఉపాసకులు వికాస్ పవార్ ముంబై నుంచి విచ్చేసి, బౌద్ధచార్యులు సునీల్ కాసారే తమదైన గొప్ప బౌద్ధ సాంప్రదాయ ఆచారాల్ని అంత్యక్రియలో నిర్వహించారు. మృతిచెందిన ముత్తెన్నకు ఓ భార్య, కుమారుడు నాగసెన్, కోడలు, కుమార్తె, వారసులుగా ఉన్నారు. ఐతే ఈ అంతిమ అంత్యక్రియల యాత్రలో పలు గ్రామాల నుంచి కుటుంబ సభ్యులు, బంధువులు సంబంధికులు విచ్చేసికన్నీరు మున్నీరైయ్యారు. ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మూగ ప్రభాకర్, షెట్పల్లి నారాయణ, ఆల్ ఇండియామాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంగరి ప్రదీప్, దళిత సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జంభవా చమార్, ప్రముఖులు, హాజరై ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చివర్లో వినూత్నమైన “బౌద్ధ పద్ధతి అంతిమ సంస్కారం” పట్ల ప్రజలు హర్షం వ్యక్తపర్చినట్లు తెలిపారు.

# మధ్యహ్నాం 3 నుంచి
# నగరపాలక కమిషనర్ ప్రజలకు అందుబాటులో



**అక్షర విజేత, నిజామాబాద సిటీ :** ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నగరపాలక సంస్థలో మధ్యహ్నాం 3 నుంచి 5 వరకు నగరపాలక కమిషనర్ ప్రజలకు అందుబాటులో ఉంటారని ఒక ప్రకటనలో కార్యాలయం అధికారులు తెలిపారు. ఇటీవల కమిషనర్ కంఠేశ్వర్ జోన్ లో రాత్రి సమయంలో కొన్నిరోజుల క్రితం ఆకస్మికంగా తనిఖీ చేసిన సమయంలో ఇద్దరు పౌరుగు సేవల ఉద్యోగులు తాగి ఉన్న స్థితిలో విధులు నిర్వహించడం గమనించి, వారిద్దరినీ తగిన విచారణ తర్వాత ఉద్యోగం నుండి తొలగించడం జరిగింది. ఇలాగే ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీల ద్వారా సిబ్బంది పనితీరు గమనించి తగిన చర్యలు తీసుకొనబడును. సిబ్బందిలో సమయపాలన జవాబుదారీతనం, పారదర్శకత పెంపొందించడానికి తగిన చర్యలు తీసుకొనబడును. నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ప్రజలకు అందుబాటులో ఉండే సమయం అన్ని పనిదినాలలో మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5వరకు నగరపాలక సంస్థలో వివిధ సేవల కొరకు కార్యాలయానికి వచ్చే నగర ప్రజలు వారి దరఖాస్తులు నేరుగా పౌరసేవ కేంద్రంలో సమర్పించవచ్చు. నిర్ణీత సమయంలో వాటిని పరిస్కరించబడును. విభాగాల అధికారులు, సిబ్బంది నిర్ణీత సమయంలో దరఖాస్తులను పరిష్కరించకపోతే దరఖాస్తుదారులు, నగర ప్రజలు అన్ని పనిదినాలలో ప్రతిరోజూ మధ్యాహ్నం 3 నుండి 5 గంటల మధ్యలో నేరుగా కమిషనర్ ను కలిసి వారి ఫిర్యాదులు అందజేయవచ్చు. కమిషనర్ కార్యాలయంలో అందుబాటులో ఉన్నప్పుడు, గ్రీన్ లైట్ ద్వారా తెలియజేయబడుతుందని, క్షేత్ర పర్యవేక్షణ మీటింగులు, ఇతర కారణాలతో కమిషనర్ అందుబాటులో లేనిచో కార్యాలయ మేనేజర్ కు, టప్పాలో గానీ అందజేయలనన్నారు. జాప్యానికి కారణం అయిన అధికారులు, సిబ్బందిపైన తగిన విచారణ తర్వాత చర్యలు తీసుకోనబడుతుందన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో బిల్డింగ్ పర్మిషన్, ఇతర సేవలు టిఎస్ బిపాస్ అనే ఆన్ లైన్ విధానంలో అందించబడుతుందన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులను నేరుగా ఎవరు కలవాల్సిన అవసరం లేదు. నియమావళికి విరుద్ధంగా నిర్మాణాలు చేయరాదన్నారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది సంస్థ సేవలకోసం, ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే, 14420 అనే టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయలన్నారు. ఇంకొక జనరల్ ఫోన్ నెంబర్ 08462- 221001 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చన్నారు. కమిషనర్ వాట్సాప్ నెంబర్ 7815957047 ద్వారా గానీ ఫిర్యాదు చేయలన్నారు. సిబ్బంది మీద ఆరోపణలు వస్తే తగిన విచారణ తర్వాత చర్యలు తీసుకొనబడుతుందన్నారు.

# అగ్ని ప్రమాదంపై అవగాహన కల్పించిన అగ్నిమాపక అధికారులు



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఎన్.ఎస్.ఎస్. యూనిట్-1, యూనిట్-2 ఆధ్వర్యంలో బుదవారం అగ్నిమాపక రక్షక దళం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆకస్మికంగా సిలిండర్ల వల్ల ప్రమాదాలు జరగవచ్చు, నీటిలో మునిగిపోవడం జరగవచ్చు, విద్యుత్ సర్కుంట వల్ల ఆహుతి కాకుండ, మనల్ని మనం ఎలా కాపాడుకోవాలో అనే అంశాలపై విద్యార్థులకు పలు పరికరాల ద్వారా ప్రయోగాత్మకంగా అగ్నిమాపక నిరోధ, నివారణ చర్యలపై అగ్నిమాపక రక్షక దళం అధికారి గంగ స్వామి వివరించారు. ఎక్కడైనా అనుకోకుండా ప్రమాదాలు సంభవించినప్పుడు ఏ .ఏ. నంబర్లకు ఫోన్ కాల్ చేయాలని అనే అంశంపై సైతం విద్యార్థులకు వివరించారు. అవినీ ప్రమాదాల నుండి ఏ విధంగా కాపాడుకోవాలో, అనే అంశాలపై పరికరాల ద్వారా ప్రయోగత్వకంగా విద్యార్థులకు అగ్నిమాపక రక్షక దళం అధికారి గంగ స్వామి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక రక్షక దళం అధికారుల తోపాటు, ఎన్. ఎస్. ఎస్. అధికారి వి. కృష్ణదాస్, గంగాస్వామి, రమేష్, శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ సి. జయ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్యం అన్నకు నామినేట్ పదవి ఇవ్వాలి

### -సమాజానికి మరింత సేవ చేసే భాగ్యం కల్పించండి
### -కాంగ్రెస్ యువజన నాయకులు మంగీలాల్ చౌహన్



**అక్షరవిజేత, దేవరకొండ :** సత్యం అన్నా అంటేనే సేవ సేవ అంటేనే సత్యమన్న అని పేరు తెచ్చుకున్న వ్యక్తి మన గుర్రం సత్యనారాయణ సత్యమన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా ప్రతినెల నిరుపేదలకు జి పి ఆర్ ట్రస్ట్ పేరుతో నిత్యవసర సరుకులు సప్లై చేయడం జరుగుతున్నది అలాగే జిపిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి మారుమూల గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తుంటారు ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలిస్తే తనకు తోచినంత సహాయం చేయడంలో ఏనాడు ఎనకాడ లేదు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోఎవరికి ఎటువంటి ఆపద వచ్చినా వెనకాడకుండా ముందుండి నడుస్తున్న వ్యక్తి మన సత్యమన్న కావున ఈ ప్రభుత్వం మన సత్యం అన్నకి ఏదైనా ఒక నామినేట్ పదవి కట్టబెట్టి మరింత సేవ చేసే భాగ్యం కల్పించాలని అదేవిధంగా మన ఖమ్మం పట్టణంలో భక్త రామదాసు కళాక్షేత్రం ఎదురుగా బ్రింద హాస్పిటల్ స్థాపించి నిరుపేదలకు ఉచిత సేవలు చేస్తున్నారని కాంగ్రెస్ యువజన నాయకులు. మంగీలాల్ చోహన్ తెలియజేశారు

# మరికల్ లో స్వచ్ఛందంగా బంద్.



**అక్షర విజేత/మరికల్/ధన్వాడ :** పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో బంగ్లాదేశ్ లో హిందువుల, దేవలయాలపై జరుగుతున్న దాడులు, మరియు హిందూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ఖండిస్తూ, ర్యాలీ మరియు నిరసన రాస్తారోకో కార్యక్రమాలను హిందూ ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో మరికల్ పట్టణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక సభ్యులు, యువతి, యువకులు, పాఠశాల, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు యాజమాన్య బృందం పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ముత్యాలమ్మ తల్లికి బోనమెత్తిన గ్రామ ప్రజలు



**అక్షరవిజేత:నర్సింహులపేట :** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో బుధవారం ముత్యాలమ్మ తల్లికి మహిళ లు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తుకొని డప్పు వాయిద్యాలతో శివసత్తుల పూనకాలతో నృత్యాలు చేస్తూ అమ్మవారి ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షణాలుచేసి చీరలు పసుపు కుంకుమలు బోనాలు నైవేద్యం సమర్పించి మొక్కులు చెలించి ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టై శ్వర్యాలతొ పిల్ల పాపలు సంతోషంగా ఉండాలని గ్రామ దేవతనువేడుకున్నారు.


# పెబ్బేరు పట్టణ బంద్ విజయవంతం

## పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్న హిందూ బంధువులు



**అక్షర విజేత పెబ్బేరు:** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా పెబ్బేరు పట్టణ హిందూ వాహిని మరియు ఇతర యువజన సంఘాల సభ్యులు,యువత పెబ్బేరు హిందూ జాగృతం ఆధ్వర్యంలో బుధవారం పెబ్బేరు పట్టణ బంద్ కు పిలుపునిచ్చారు. హిందూ జాగృతి సభ్యులు మంగళవారం సాయంత్రం షాప్ యజమానులకు బందులో స్వచ్ఛందంగా పాల్గొని బంధ్ కు సహకరించాలని తెలిపారు. స్వచ్ఛందంగా పాల్గొన్న హిందూ బంధువులు వేణుగోపాల స్వామి ఆలయం నుండి కొల్లాపూర్ కమాన్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.మున్సిపాలిటీ పరిధిలోని వాణిజ్య సముదాయాలు స్వచ్ఛందంగా మూసుకుని బందుకు సహకరించారు.

# సీ.ఎం. రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన బాల్కొండ కాంగ్రెస్ ఇంచార్జ్




**అక్షర విజేత, మోర్తాడ్ :** అమెరికా, దక్షిణ కొరియా దేశాల పర్యటనను ముగించుకొని, సీఎం రేవంత్ రెడ్డి విజయవంతంగా తెలంగాణ రాష్ట్రానికి తిరిగి బుధవారం రోజున వస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డికి బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి స్వాగత పలికారు. అమెరికా, దక్షిణ కొరియా దేశాలలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించి తెలంగాణ రాష్ట్రానికి ఆయా దేశాల నుండి పెట్టుబడులు రాష్ట్రానికి వెల్లువలవచ్చేలా కృషి చేశారని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి కొనియాడారు. తెలంగాణకు భవిష్యత్తులో రాష్ట్రానికి ట్యాంగ్ లైన్ తీసుకురావాలని కోరడం జరిగిందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడం వల్ల, రాష్ట్రంలో అభివృద్ధితో పాటు, నిరుద్యోగులకు, యువకులకు ఉద్యోగ, ఉపాధి లభించేలా సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సైతం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.

# బిజేపి నాయకుల అరెస్ట్

**అక్షర విజేత, నిజామాబాద్ రూరల్ :** బంగ్లాదేశ్ హిందువులపై హింసకాండకు నిరసనగా బుధవారం హిందువూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న బంద్ పిలుపులో భాగంగా ఉదయం నుండి నగరంలో శాంతియుతంగా బంద్ చేయించడం జరిగింది. శాంతియుతంగా బంద్ చేయిస్తున్న కార్యకర్తలపై పోలీసుల అత్యుసాహం చేయడం జరిగింది. కార్యకర్తలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ పంపించడం జరిగింది. అరెస్ట్ అయిన వారిలో జిల్లా కార్యాలయ సెక్రటరీ దోంతుల రవి, విజయ్, మేకల సాయి, ప్రవిణ్, శ్యామ్, కొటేష్ హరిష్, అనంద్, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో సిజిహెచ్ఎస్ వెల్ నెస్ సెంటర్ ను ఏర్పాటుచేయాలి



**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** జిల్లాలో సిజిహెచ్ఎస్ వెల్ నెస్ సెంటర్ ను ఏర్పాటుచేయాలని వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమ సమన్వయ కమిటీ ఆద్వర్యంలో బుధవారం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ను కలసి వినతి పత్రం అందించారు. ఇంతకు ముందు సమర్పించిన పత్రానికి పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ తక్షణ స్పందన తెలియజేసి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖకు లేఖ వ్రాయడం జరిగిందని తెలియజేసారు. నిజామాబాద్ డివిజన్ లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు వారిపై ఆధారపడిన వారు కలుపుకుని సుమారుగా 7500 కు పైగా ఉన్నారని, వారందరు ఏ చిన్న ఆరోగ్య సమస్యకైనా హైదరాబాద్ వరకూ వెళ్ళవలసి రావడం, వ్యయప్రయాసలతో కూడుకొని వుందని తెలియజేసారు. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని నిజామాబాద్ లో సిజిహెచ్ఎస్ వెల్ నెస్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లైతే ఉద్యోగులు, పెన్షనర్లకు సౌలభ్యం ఏర్పడుతుందని మరొక్కసారి విజ్ఞాపనను తెలియజేసారు. దీనికి పార్లమెంట్ సభ్యులు స్పందించి సంబంధిత మంత్రిత్వ శాఖను సంప్రదించి నిజామాబాద్ లో సిజిహెచ్ఎస్ వెల్ నెస్ సెంటర్ ఏర్పాటుకు సహాయపడుతానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రతాపరెడ్డి, షేక్ హుస్సేన్, మోహన్ దాస్, ఈవిఎల్ నారాయణ, నారాయణ, నవీన్ కుమార్, ఎస్ఆర్ఓ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తున్న విద్యుత్ అధికారులు

**అక్షర విజేత,పెబ్బేరు:** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ పరిధిలో సుభాష్ చౌరస్తా నుండి బస్టాండ్ కు పోయే దారిలో రమేష్ కిరాణం జనరల్ స్టోర్ దగ్గర విద్యుత్ వైర్ల మధ్యలో చెట్టు విరిగి పదహారు నెలలు గడుస్తున్నా విద్యుత్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని చెట్టు ఆవరణలో ఉన్న షాప్ యజమాని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇట్టి విషయమై షాప్ యజమాని విద్యుత్ అధికారులకు పలుసార్లు విన్నవించినా చర్యలు మాత్రం తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు.నిత్యం అదే రోడ్డులో మున్సిపల్ అధికారులు,కౌన్సిలర్లు,కరెంటు అధికారులు తిరుగుతూ చూసుకుంటూ పోతారు తప్ప దాని పట్టించుకునే నాథుడే లేడు.ఆ చెట్టు మధ్యలో పెద్ద సర్వీస్ లైన్ వైర్లు పోవడం వల్ల వర్షం పడినప్పుడు చెట్టుకు షాట్ వస్తుందని షాప్ యజమాని తెలిపారు.చెట్టు నీడ ఉండడంవల్ల ఎప్పుడు జనాలు బైకులతో రద్ధిగా ఉంటుంది.ఎలాంటి ప్రమాదం జరగక



ముందే అధికారులు స్పందించి ఆ చెట్టుకొమ్మని తొలగించి,ప్రజలకు హాని కలగకుండా, చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# అక్రమ సంబంధం బాలుడు కిడ్నాప్ ఆపై హత్య



సంఘటన స్థాలాన్ని పరిశీలించిన డి ఎస్ పి, పోలీస్ సిబ్బంది



హత్య గావింపబడ్డ బాలుడు



బాలుడి ఫైల్ ఫొటో

**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి** అక్రమ సంబంధం నిండు ప్రాణాన్ని బలి తీసుకున్న సంఘటన ఇటిక్యాల మండల పరిధిలోని మునగాల గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. తనను కాదని వేరొక వ్యక్తితో అక్రమ సంబంధం నడుపుతుందన్న నెపంతో ఆమెపై ప్రతీకారం తీర్చుకొనుటకు ఆమె ఏడు సంవత్సరాల బాలుడిని కిడ్నాప్ చేసి ఆపై హత్య చేసిన నిందితుడు. డీఎస్పీ సత్యనారాయణ కథనం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఇటిక్యాల మండలం మునగాల గ్రామానికి చెందిన సమీరా బేగం, జమీర్ దంపతుల కుమారుడు షేక్ రఫీ మంగళవారం మధ్యాహ్నం 3:00 నుండి కనిపించడం లేదని తల్లిదండ్రులు రాత్రి పది గంటల సమయంలో ఇటిక్యాల పోలీస్ స్టేషన్లో తమ కుమారుడు తప్పిపోయినట్లుగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును ఆధారంగా చేసుకున్న పోలీస్ సిబ్బంది వారు అనుమానం వ్యక్తం చేసిన వ్యక్తి మునగాల గ్రామానికి చెందిన మౌలాలిని బుధవారం విచారణ చేపట్టగా నిందితుడు బాలుడిని కిడ్నాప్ చేసి హత్య చేసిన వివరాలను స్వయంగా వివరించినట్లు తెలిపారు. హత్యకు గల కారణాలను నిందితుడు మౌలాలి వెల్లడిస్తూ మునగాల గ్రామానికి చెందిన కాసింసాబ్ యొక్క మూడవ కూతురు మాలన్ బీని తన వివాహం చేసుకున్నానని తమకు ముగ్గురు సంతానం ఉన్నారని అయితే తన సొంత బామ్మర్ది అయినా షేక్ జమీర్ భార్య సమీరా బేగంతో గత కొంతకాలం నుండి అక్రమ సంబంధం నడుపుతున్నానని ఆ క్రమంలోనే ఆమెకు అప్పుడప్పుడు డబ్బు అందజేసే వాడినని తెలిపాడని గత ఆరు నెలల క్రితం షేక్ జమీర్ తన దగ్గర రెండు లక్షల రూపాయలు అప్పు తీసుకున్నాడని ఆ డబ్బులు తిరిగి ఇవ్వలేదని దానితోపాటుగా తన దగ్గర డబ్బులు తీసుకుని సమీరా బేగం వేరే వారితో అక్రమ సంబంధం నడుపుతున్న విషయాన్ని చాలా పర్యాయాలు ఆమెకు వద్దని చెప్పిన వినలేదని దానిని మనసులో పెట్టుకొని ఆ కుటుంబానికి ఏ రకంగానైనా బాధ పెట్టాలని ఉద్దేశంతో సమీరా బేగం, షేక్ జమీర్ దంపతుల కుమారు షేక్ రఫీ వయస్సు ఏడు సంవత్సరాల ( 7 ) ఇంటి ముందు ఆడుకుంటున్న షేక్ రఫీని తన బైక్ పై ఎక్కించుకొని ఇటిక్యాల మండల పరిధిలోని శివనంపల్లి కందిచేను పక్కన గల ముళ్ళకంపలలో బాలుడు గొంతు పిసికి చంపి వేసినట్లు నిందితుడు మౌలాలి ఒప్పుకున్నట్లు డీఎస్పీ సత్యనారాయణ తెలిపారు. సంఘటన స్థలానికి అలంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి బాబు , ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్,కోదండపురం ఎస్సై స్వాతి, ఉండవెల్లి ఎస్ఐ తదితరులు చేరుకొని పరిశీలించి వివరాలను సేకరించారు. బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ఏరియా ఆసుపత్రికి తరలించిన బాలుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ సత్యనారాయణ తెలిపారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com